

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 1 | ఆగస్టు | 2025 | పేజీలు : 21


## మానవతా దృక్పథంతో
# వైద్య సేవలు అందించాలి

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి జులై 31 (మేజర్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మానవతా దృక్పథంతో అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క వైద్యాధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిగతా 2లో..



## పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు
# డ్యూటీ మీట్లు దోహద పడుతాయి



తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్అభిలాష బిష్ట్

68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్ లో 18 పథకాలు సాధించిన తొలి రాష్ట్ర పోలీస్ తెలంగాణ

అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: పోలీస్ అధికారులు తమ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు పోలీస్ డ్యూటీ మీట్లు ఎంతగానో దోహద పడుతాయని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో పి.టి.సి మామూనూర్ వేదికగా రెండవ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్ట, అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మిగతా 2లో..

## నారాయణపురం లో
# దారుణం

నిద్రిస్తున్న బాలుడి గొంతు కోసిన అగంతకులు



3 లో

## వరంగల్ మహా నగరానికి
# మహర్ధశ

ప్రపంచ పటంలో కలికితు రాయిగా వరంగల్ నగర అభివృద్ధి

ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేక చొరవతో మరింత అభివృద్ధి



8 లో









# ఇక సులభం గా పెన్షన్ ల జారీ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

దేవరుప్పుల, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: చేయూత పెన్షన్ల పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చేందుకు ప్రభుత్వం ఫేస్ రికాగ్నిజేషన్ తో పింఛన్లు అందజేసే పద్ధతిని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఫేస్ రికగ్నిజేషన్ విధానాన్ని పరిశీలించుటలో బాగంగా గురువారం దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామ పంచాయతీ లోని పోస్ట్ ఆఫీసు ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి ఫేస్ రికాగ్నిజేషన్ (ముఖ చిత్రం తో గుర్తింపు) తో పెన్షన్ పంపిణీ విధానాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూ బయోమెట్రిక్ సమస్యలను చెక్ పెట్టే దిశగా ఫేసియల్ రికగ్నిషన్ వ్యవస్థ దోహద పడుతుందన్నారు. తద్వారా మరింత సులభంగా లబ్ధిదారులకు పెన్షన్లను అందుతాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన సాఫ్ట్ వేర్ అయినటువంటి ఫేస్ రికగ్నిజేషన్ (ముఖచిత్రం) తో పింఛన్లు అందజేసే పద్ధతి జనగామ జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైందని, జిల్లాలో మొత్తం 69086 పింఛన్లకు గాను నేటికి 27086 పింఛన్లు కొత్త విధానంతో తపాల కార్యాలయల్లో చేయూత పింఛన్లను అందజేశారన్నారు. తనిఖీ లో భాగంగా పెన్షనర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారికి ప్రభుత్వం అందించే పెన్షన్ రూపాయలలోనీ చిల్లర 16/- రూపాయలు తపాల సిబ్బంది అందిస్తున్నారా లేదా అని వారిని అడగడం జరిగింది. అలాగే తపాల సిబ్బంది కి ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు కార్యక్రమం లో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మానవతా దృక్పథంతో

# వైద్య సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను






దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామంలో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం డిసిహెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్లు దోహదపడుతాయి

మొదటి పేజీ తరువాయి..

డ్యూటీ మీట్ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగన్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్లో రాష్ట్రంలో ఏడు జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంటెలిజెన్స్ ,యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ వింగ్, జి.ఆర్.పి, ఐటీఅండ్టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు నాలుగు వందలకు పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్, కంప్యూటర్, డాగ్ స్క్వాడ్, ప్రొపెషనల్ ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడనున్నారు. ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా పోటీల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు గౌరవ వందనం నిర్వహించిన అనంతరం క్రీడలో ముఖ్య అతిథి చేతుల మీదుగా డ్యూటీ మీట్ జెండాను ఎగురు వేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో పోటీల్లో పాల్గొన్న అధికారులకు ముందుగా అభినందనలు తెలియజేస్తూ దేశంలో నేర దర్యాప్తుతో పాటు అన్ని విభాగాల్లో తెలంగాణ మొదటి రెండు స్థానాల్లో





నిలువడం సంతోషించ దగ్గ విషయమని అన్నారు. మీరందరు కష్టపడి పని చేయడం ద్వారా మనకు ఈ కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయని, అలాగే జాతీయ స్థాయిలో డ్యూటీ మీట్లో చక్కటి ప్రతిభ కనబరిచి అన్ని విభాగాల్లో పతకాలను సాధిస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. మీరందరిపై నమ్మకం ఉందని, మీరందరు కఠినంగా సాధన చేస్తే తప్పక విజయం సాధిస్తారని పేర్కొన్నారు. అడిషినల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ వరంగల్లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవసారి అని గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తోలి రాష్ట్ర పోలీస్గా తెలంగాణ ఘనత సాధించినట్లు తెలిపారు. ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అంతకు ముందు వరంగల్ పోలీస్





కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై వివరించారు. కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్కుమార్, షేక్ సలీమా, రాజ మహేంద్రనాయక్, పిటిసి ప్రిన్సిపల్ ఎస్పి పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపురం లో దారుణం

## నిద్రిస్తున్న బాలుడి గొంతు కోసిన అగంతకులు

కేసముద్రం,జూలై 31: గుర్తు తెలియని వ్యక్తులు నిద్రిస్తున్న ఓ బాలుడి గొంతు కోసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం లోని నారాయణపురం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి, (తెల్లవారితే గురువారం) చోటు చేసుకుంది.బాధిత బాలుడు మనీష్ కుమార్ నానమ్మ మంగమ్మ తెలిపిన కథనం ప్రకారం.. నారాయణపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న ఉపేందర్,శిరీష దంపతులకు ముగ్గురు సంతానం కాగా చిన్న కుమారుడు ఎనిమిది నెలల క్రితం నీటి సంపులో పడి మృతి చెందాడు. ఉపేందర్ వృత్తిరిత్యా వాహన డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.బుధ వారం రాత్రి ఉపేందర్ దంపతులు తమ ఇద్దరు కుమారులతో కలిసి ఇంటి లోపల నిద్రించారు. ఇంటికి రెండు డోర్లు ఉండగా ఒక డోర్ కు లోపల బెడెం(గొళ్లెం) ఉందని, మరొక డోర్ కు గొళ్లెం లేదని,గుర్తు తెలియని వ్యక్తులు గొళ్లెం లేని మెయిన్ డోర్ నుంచి బుధవారం అర్ధరాత్రి ఇంట్లోకి జొరబడి తన మనవడు మనీష్ కుమార్ గొంతు కోసినట్లు తెలిపారు.తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో మునిష్ కుమార్ రోదిస్తుండగా ఎందుకు రోధిస్తున్నాడని తను, బాలుడి తండ్రి ఉపేందర్ మనీష్ ను చూడగా బాలుడు వేసుకున్న స్కూల్ యూనిఫామ్ పై రక్తస్రావం జరిగి ఉందని తెలిపారు. దీంతో భయాందోళన చెందిన తాము వెంటనే బాలుడిని గ్రామంలోని ఓ వైద్యుని దగ్గరికి తీసు కెళ్లామని, బాలుడిని చూసిన వైద్యుడు అతనిని వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించాలని సలహా ఇవ్వగా తాము వెనుతిరిగినట్లు తెలిపారు.కాగా వైద్యుని ఇల్లు బొడ్రాయి వద్ద ఉందని, కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కారులో బొడ్రాయి వద్దకు వచ్చి వెనుతిరిగి వెళ్ళారని ఓ వ్యక్తి తెలిపినట్లు ఆమె చెప్పారు. తీవ్ర గాయాలైన బాలుడు మునీష్ కుమార్ ను చికిత్స నిమిత్తం మహబూబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత బాలుని తండ్రి ఉపేందర్ మాట్లాడుతూ తన చిన్న కుమారుడు ఎనిమిది నెలల క్రితం వాటర్ సంపులో పడి మృతి చెందాడని,గ్రామంలో తనకు ఎవరితోనూ శత్రుత్వం లేదని, గుర్తుతెలియని



అగంతకుడు తన కుమారుని గొంతు కోసినట్లు కన్నీరు మున్నీరుగా విలపించారు.కాగా విషయం తెలుసుకున్న కేసముద్రం ట్రైనీ ఎస్ఐ నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి,వివరాలు సేకరించారు. బాలుడి గొంతు కోసిన విషయమై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

### చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్..

కత్తి కాటుకు గురై మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు మనీష్ కుమార్ ను మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తానని భరోసానిచ్చారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మురళి నాయక్ పోలీసులను ఆదేశించారు.





# రైతులకు అందుబాటులో నాణ్యత గలఎరువులు విత్తనాలు అందించాలి




### ఫర్టిలైజర్ పెస్టీసైడ్స్ షాప్ ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి

నెల్లికుదురు జూలై 31 మేజర్ న్యూస్(సూర్య): రైతులకునాణ్యత గల ఎరువులు విత్తనాలు అందించాలనిబ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులుఎదల్ల యాదవ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోఓంకార్ అయ్యప్ప ఫర్టిలైజర్, ఫస్టిపసైడ్స్, సీడ్స్ దుకాణాన్నియాప్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి, నిర్వాహకులు కాసంవేణు తో కలిసిప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూరైతులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్,యాజమాన్య కుటుంబసభ్యులు కాసం బిక్షపతి,సత్యవతి,నవ్య, రైతులు లేగల మల్లారెడ్డి, వేములఎల్లారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### సీఐ రమేష్ నుకలిసిన పెరక సంఘం నాయకులు




వెంకటాపురం నూగూరు జులై 31 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలం నూతన సీఐగా బాధ్యతలను చేపట్టిన సీఐ ముత్యం రమేష్ ను గురువారం పెరిక సంఘం నాయకులు మర్యాధ పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కుల పెద్దలు శాలువా కప్పి సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పల్నాటి నాగేశ్వరరావు, చిడం సాంబశివరావు, పల్నాటి ప్రకాష్ రావు, క్యాప నరసింహారావు, చిట్టెం వాసు, చిట్టెం రవి చిట్టెం సాయి తిప్పని సమ్మయ్య ఆదినారాయణతదితరులు పాల్గొనడం జరిగింది.

### నియామక పత్రం అందుకున్న దండు రమేష్



మల్హర్, జూలై 31 మేజర్ న్యూస్ సూర్య :మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా దండు రమేష్ ను నియమిస్తూ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్ లోని తన ఛాంబర్లో దండు రమేష్ కు నియామక పత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకం గ్రామాల్లో సక్రమంగా అమలు అయ్యేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జెనరల్ సెక్రటరీ కుంభం స్వప్న రెడ్డి, తాడిచర్ల పిఏసీఎస్ డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, కాటారం మాజీ ఎంపిపి పథకాని సమ్మయ్య, ప్రచార కమిటీ ఛైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు ఆకుల శ్రీనివాస్,కుంట సదానందం, తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, త్రిపైరనేని వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ముందుంచడంలో బిఆర్‌యస్ సోషల్ మీడియా పనిచేయాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ వైఫల్యాలను ముందుంచడంలో బి ఆర్ యస్ సోషల్ మీడియా పనిచేయాలని పాలకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గర్వందుల మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా యువత చాలా ఆక్టివ్ గా పని చేస్తుందని,తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి అలాగే మన నియోజకవర్గం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూఈ కాంగ్రెస్ పార్టీ 420 బోగస్ హామీలతో ప్రభుత్వంలోకి వచ్చిన వివరణ ప్రజలకు తెలియజేస్తూ మీరు చాలా చురుగ్గా పనిచేయాలని సోషల్ మీడియా యువతకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోగు గోపి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,జిట్టబోయిన కోంరెల్లి,కడుదూరి సంపత్,గడ్డం హరికృష్ణ, ఉప్పల సాయి,నిమ్మల అనిల్,గ్యార సిద్దు,సురేష్ నాయక్,శంకర్ నాయక్ యూత్ సోషల్ మీడియా వారియర్స్ పెద్ద ఎత్తున పాల్గోన్నారు.



# సహకార రంగంలో 'ముల్కనూర్' భేష్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

### సహకార సంఘం, పాల డెయిరీ ని సందర్శించిన జిల్లా కలెక్టర్

భీమదేవరపల్లి, జూలై 31(మేజర్ న్యూస్ సూర్య): ముల్కనూర్ మహిళా సహకార డెయిరీ నిర్వహణ, ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా డెయిరీ, సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ డెయిరీ ని ప్రారంభించిన తీరు, పెట్టుబడి, వనరులు, పాల





స్వీకరణ, క్వాలిటీ, పరిశీలన, రవాణా సదుపాయాలు, ప్రాసెసింగ్, మహిళా పాల ఉత్పత్తి సంఘాల పనితీరు, వాటి ప్రయోజనం, ప్రొడక్ట్ డిజైనింగ్, లాభనష్టాలు, డెయిరీ పనితీరు, నిర్వహణ, మహిళల ఆర్థిక అభివృద్ధి, బిల్లుల చెల్లింపులు, పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాశ్చరైజేషన్, శీతలీకరణ, పాల ప్యాకెట్ల తయారీ విధానం తదితర అంశాల గూర్చి డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ముల్కనూర్ సహకార సంఘాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడి రైతులతో ముచ్చటించారు. బ్యాంకు రైతులకు అందిస్తున్న సేవలు, లోన్లు, సేవింగ్స్, రైతులకు అందించే సౌకర్యాలు, సబ్సిడీ, లోన్ రికవరీ, ఎరువులు, సహకార సంఘం పనితీరును గూర్చి జీఎం రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు లను కలెక్టర్



అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముల్కనూర్ మహిళా డెయిరీ, ముల్కనూర్ సహకార సంఘం అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వీక్షించారు. సహకార రంగంలో దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న మహిళా డెయిరీ, సహకార సంఘం ప్రతినిధులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ స్ఫూర్తితోనే పరకాల మహిళా డెయిరీ ని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ముల్కనూర్ డెయిరీ ని సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, ఏపీవో కుమారస్వామి, ఏవో పద్మ, ఏపిఎం దేవానంద్, ఎస్త్ను సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



## డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి జులై 31 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ మౌనిక డెంటల్ హాస్పిటల్ ను గురువారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి యువ డాక్టర్ లు ప్రయత్నాలు చేయడం సంతోషకరం అని, మనం పుట్టిన చోట మన ప్రాంత ప్రజలకు మంచి వైద్యం అందేలా మీరు వైద్య సేవలు అందించాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్టాక్ వివరాలు పక్కాగా తెలియాలి

- రిజిస్టర్ లన్ని అప్డేట్ ఉండాలి
- నిబంధనలను ఉల్లంగిస్తే చర్యలు
- ముందస్తు పరీక్ష లు ముఖ్యం
- ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక పర్యవేక్షణ
- వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం... ప్రాక్టీస్ చేస్తే ప్రతీది సులభమే
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

దేవరుప్పుల, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: దేవరుప్పుల మండలంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విస్తృత పర్యటనలు చేశారు.ముందుగా ఫర్టిలైజర్ షాప్ లను కలెక్టర్ సందర్శించి ఇప్పటి వరకు ఆ షాప్ లో జరిగిన యూరియా అమ్మకాల రిజిస్టర్ లను, స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని ఎవరైనా అధిక ధరలకు అమ్మిన, అవసరం లేని వారికి యూరియా అమ్మిన సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.షాప్ లో ఎంత యూరియా స్టాక్ ఉంది దానికి సంబంధించిన రేట్లు తదితర సమాచారం ప్రజలకు తెలిసే విధంగా ప్రతి షాప్ లో బయట బోర్డు ను ప్రదర్శించాలన్నారు.అనంతరం పిహెచ్సి ని సందర్శించి ఓపీ, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, మందుల నిల్వ లను పరిశీలించిన అనంతరం వైద్యాధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు.రోజు ఓపి కి ఎంత మంది వస్తున్నారు, వారిలో ఎంతమంది జ్వరంతో బాధపడుతున్నారు,





అలాంటి వారికి సంబంధించి మీరు తీసుకున్న చర్యలు ఏంటి, ఇప్పటివరకు ఎన్ని టెస్టులు జరగాయన్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రజలకు ఎంతో నమ్మకం ఉన్నదని అందుకు తగ్గట్టు గా నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం ముగిసే వరకు ప్రజల ఆరోగ్యం మీద మరింత శ్రద్ధ వహించాలన్నారు. ఓపి కి వచ్చే ప్రతి ఒక్కరికి టెస్టులు జరగాలని, ముందస్తుగా వారికి వైద్యం అందిస్తే జ్వరంతో బాధపడకుండా ఉంటారన్నరు .అనంతరం జడ్పీ హై స్కూల్ కి వెళ్లిన కలెక్టర్ ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ని పరిశీలించి 10 వ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఎలా జరుగుతున్నాయి క్లాస్ లు, అన్ని సబ్జెక్ట్ లు అర్థమవుతున్నాయా, ఏ ఏ సబ్జెక్ట్ లు మీకు ఇబ్బంది గా ఉంటున్నాయి అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వివిధ సబ్జెక్ట్ లలో విద్యార్థుల సామర్థ్యలను కలెక్టర్ పరీక్షించారు. ప్రాక్టీస్ చేస్తే ఏదైనా సులభం గా అనిపిస్తుందని, ఒకటికి రెండు సార్లు చదవాలని,డౌట్ లు రాగానే ఉపాధ్యాయులను అప్పటికప్పుడు అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు.వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కూడా లక్ష్యం పెట్టుకోవాలన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. ఎప్పుడు స్టార్ట్ చేసారు, ఇసుక, మొరం విషయాల్లో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా, మేస్త్రి లు క్రమం తప్పకుండ వచ్చేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో విద్య, వైద్య, వ్యవసాయ, హోసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో మమేకం కావడం ఆనందంగా ఉంది



**పాఠశాల విద్యార్థులకు**

**హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం**

**ఆజంనగర్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 31 మేజర్ న్యూస్: పాఠశాల విద్యార్థులతో మమేకం కావడం తనకెంతో ఆనందంగా ఉందని విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు.ఈసందర్భంగా గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన₹ కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు.జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాల్లోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి₹ పాఠశాల ఆవరణ మొత్తం కలియతిరిగారు పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి₹ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారి కి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి₹ త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ నాగరాజు ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు, పంచాయతీ సెక్రెటరీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**వంటశాల పరిశుభ్రంగా ఉంచాలి**

**ప్రభుత్వ సంక్షేమ,వసతి గృహాల పిల్లల ఆరోగ్య పరిరక్షణ పై శ్రద్ధ చూపాలి**

**దుగ్గొండిలో కిషోర రక్ష ఆరోగ్య కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



దుగ్గొండి జులై 31 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని,వంటశాల ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. మండలంలోని కేజీబీవీ హైస్కూల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిషోర్ రక్ష హెల్త్ క్యాంపును ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి ప్రతి విద్యార్థికి కిషోర్ ఆరోగ్య రక్ష కార్డులు అందజేసి వాటిలో ఆ విద్యార్థి ఆరోగ్యం వివరాల నమోదును దగ్గరుండి నమోదు చేయించారు.ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్,షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డు లో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపు లను తరచుగా నిర్వహించడం జరుగుతుందని,పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు మరియు ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.కిషోర్ రక్ష ఆరోగ్య కార్డులను మొట్టమొదటగా దుగ్గొండి కేజీవీబీలో ప్రారంభించి విడతలవారీగా ప్రభుత్వ వసతి గృహాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విడతల వారీగా ప్రారంభించుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, ఈ కిశోర రక్ష కార్డు వలన విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా విద్యాలయాల్లో లభిస్తుంది అనే నమ్మకాన్ని పిల్లల తల్లిదండ్రులకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.విద్యార్థులు రేపటి భవిష్యత్తు పునాదులు వారి ఆరోగ్య భవిష్యత్తు మీద రాష్ట్ర అభివృద్ధి ఆధారపడుతుందని కిషోర రక్ష ఆరోగ్య కార్డులు విన్నుతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు.కిషోర్ రక్ష ఆరోగ్య కార్డును ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు.కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా హెడ్మాస్టర్ కు సూచించారు. స్టోర్,కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు,కారం పులుపు తగ్గించాలని సూచించారు.అనంతరం కస్తూరిబా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తాసిల్దార్ రాజేశ్వర్ రావు,కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి ,డాక్టర్స్,నర్సులు,ఎఎన్ఎమ్స్ లు తదితరులు పాల్గొన్నారు.





## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఆన్లైన్ చేసిన వెంటనే దరఖాస్తుదారులకు నోటీసులు జారీ అనంతరం విచారణ చేసి వాటి పరిష్కారానికి తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, నోటీసులు జారీ, వాటి పరిష్కారానికి చర్యల పై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వోలతో కలిసి ఆర్డీవో, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇప్పటి వరకు పూర్తి చేసిన భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ, ఇంకా ఎన్ని చేయాల్సి ఉన్నది, ఆన్లైన్ చేసిన దరఖాస్తులలో పరిష్కారం ఇప్పటి వరకు ఎన్నెన్ని పరిష్కరిస్తారని తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయాలలో అదనపు సిబ్బందిని కేటాయించడం జరిగిందని, కాబట్టి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అవసరమైన చోట్ల ఇంకా అదనపు సిబ్బందిని తహసీల్దార్ కార్యాలయాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గౌరవెల్లి ప్రాజెక్ట్ కు భూసేకరణ, పరిహారం చెల్లింపు గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.




## ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా జరగాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### నగరంలోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటనలు

వరంగల్ టౌన్, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం నగర పరిధిలోని హన్మకొండ లోగల ఏసియన్ మాల్ ప్రాంతం లో గల రెండు పడకల గదుల సమూహాన్ని, వరంగల్ 35 వ డివిజన్ లోని పుప్పాల గుట్ట ప్రాంతంలో వాటర్ ట్యాంక్ ప్రాంతం లో శానిటేషన్ తో అండర్ డక్ట్ పార్క్ ప్రాంతాల్లో చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో గల ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేలా చూడాలని, 35 వ డివిజన్ పుప్పాలగుట్ట ప్రాంతం లో పర్యటించి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సిబ్బంది ఫేస్ అటెండెన్స్ ను కమిషనర్ పరిశీలించారు. పారిశుద్ధ సిబ్బందితో ప్రత్యక్షం గా మాట్లాడిన కమిషనర్ క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణను నిర్వహించే తీరు తో పాటు భోజనం ఒక పూట సరిపోతుందా, రెండు పూటలు అందించాలా అని అడిగి తెలుసు కున్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. అమృత పథకంలో భాగంగా నిర్మించిన పార్క్ ను అండర్ గ్రౌండ్ డక్ట్ ను కమిషనర్ పరిశీలించారు. శివనగర్ లో అసంపూర్తి గా నిర్మాణంలో ఉన్న డక్ట్ ను పరిశీలించిన కమిషనర్ వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బాలసముద్రం ప్రాంతంలో ఉన్న రెండు పడకల గదుల సమూహాన్ని పరిశీలించిన కమిషనర్ ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగిన బుషేష్ ను తొలగించాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి డి ఈ లు రాజ్ కుమార్ రంగారావు ఏ ఈ హబీబ్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# కె.జి.బి.వి.ని పరిశుభ్రంగా ఉంచాలి

### పరిశుభ్రం తోనే ఆరోగ్యం

### ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ పాటించాలి

### వంటగది నిరంతరం శుభ్ర పరచాలి

### వేడిగా ఉన్న పదార్థాలనే విద్యార్థినులకు వడ్డించాలి

తరిగొప్పుల జులై 31 మేజర్ న్యూస్ సూర్య : ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థినులను గమనిస్తూ ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవాలి. నిర్వహణ అధికారులు కు, ఉపాధ్యాయులు కు సూచించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ గురువారం రోజున తరిగొప్పుల మండలంలో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు.





విద్యార్థినులతో మాట్లాడారు. మెనూ బోర్డ్ ను పరిశీలిస్తూ భోజనం ఎలావుంది? మెనూ ప్రకారంగా పెడుతున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులందరు పాఠశాలలో ఉండాలని, 100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.వంట శాలను సందర్శించి విద్యార్థినులకు వండిన ఆహార పదార్థాలు పరిశీలించారు. స్టోర్ రూమ్ ను సందర్శించి నిల్వ చేసిన సరుకులను పరిశీలిస్తూ నాణ్యమైన సామగ్రిని తెప్పించుకోవాలన్నారు. అదే పాఠశాలలో విద్యార్థినులకు ఆర్వోఆర్ ప్లాంట్ ద్వారా అందిస్తున్న త్రాగునీరు యంత్రాన్ని పరిశీలించారు.వనమహోత్సవం సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులుతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న, బాలికల అభివృద్ధి అధికారిణి గౌసియా బేగం , ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఎంఈఓ జానకి, కార్యదర్శి భాగ్యలక్ష్మిఇతర అధికారులు ఉన్నారు.

# ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను తనిఖీ చేసిన మేయర్

### చెత్త తరలింపు ప్రక్రియ

### వేగవంతం గా కొనసాగాలని ఆదేశం

హనుమకొండ, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ లోని బాలసముద్రం వెహికల్ షెడ్ లో బల్దియా నిర్వహిస్తున్న ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో చెత్త తరలింపు తీరు ను నగర మేయర్ గుండు సుధారాణి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి చెత్త తరలింపు తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతం చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ద్వితీయ చెత్త తరలింపు కేంద్రం లోకి చేరే చెత్తను వేగవంతంగా తరలించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ,శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్,సురేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రామలింగేశ్వరస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్

### ఆలయపాకశాల కోసం మూడు లక్షల విరాళం అందిస్తానన్న ఎమ్మెల్యే

నెల్లికుదురు జూలై 31 మేజర్ న్యూస్(సూర్య): ఎంతోగోప్పవిశిష్ట చరిత్ర గలదేవాలయప్రతిష్టాపన లో పాలుపంచుకోవడందేవుడు కలిగించిన భాగ్యం గా భావిస్తున్నాననిమహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన యంత్ర ప్రతిష్ఠ, నవగ్రహ, సుబ్రహ్మణ్య స్వామి, వాసవి మాత ప్రతిష్ఠ, దేవాలయ సంప్రోక్షణ కార్యక్రమంలోఎమ్మెల్యే



మురళి నాయక్ పాల్గొని ప్రత్యేకపూజలునిర్వహించారు.ఆలయ వేడుకలను పాలుపంచుకున్న ఎమ్మెల్యేమురళి నాయక్ కి ఆలయ పూజారులు వెలకూచిసోమశేఖర శర్మ, వెంకన్న,చంద్ర ప్రకాష్ లు శాలువా కప్పి గౌరవంగా



సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి వారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది. శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రతి ఒక్కరిని అభినందించారు,అంతేకాకుండా ఈ ఆలయ అభివృద్ధిలో భాగంగా శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో పాకశాల నిర్మాణానికి ఎమ్మెల్యే గారు తన సొంత నిధుల నుండి 3లక్షల రూపాయలు ఇస్తానని తెలియజేశారు.శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆశీస్సులు నెల్లికుదురు గ్రామ ప్రజల పై



ఉండాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పడి పంటలు బాగాపండాలని ఆ దేవుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, లక్ష్మారెడ్డి, జిల్లాసీనియర్ నాయకులుసత్యపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్,మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్,యూత్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్,మండలనాయకు లు ఆకుతోట సతీష్,పులి వెంకన్న,కుమ్మరి కుంట్ల మానేందర్, వెన్నం క్రాంతి,ఇట్టేదేవేందర్ రెడ్డి,రాస వెంకట్ రెడ్డి,కొప్పు శ్రీను,బొల్లు లింగమూర్తి,పులి నరసయ్య,సలుగు వీరేష్,పులి శ్రీను,బానోతు రమేష్,లక్ష్మి వెంకటేశ్వర సేవాట్రస్ట్ సభ్యులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు అందించడమే కాదు వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా పనిచేయాలి




### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో సంభందిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యా, డిఆర్డీఏ, క్రీడల శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. మహిళలు, పిల్లల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యా, గర్భిణీలకు, బాలింతలకు,మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాల నుండి అందుతున్న సేవలు,బాల్య వివాహాల నిర్మూలన, పోషన్ అభియాన్, బేటి బాచావో బేటీ పడావో, చైల్ హెల్ప్ లైన్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు తదితర కార్యక్రమాల అమలు తీరును ప్రాజెక్టు ల వారిగా కలెక్టర్ కూలంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల సంరక్షణ, బాల్య వివాహాల నివారణపై సమీక్షించి ప్రణాళిక ప్రకారం స్నేహ క్లబ్ లు, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సమన్వయంతో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో వంద శాతం ముఖ గుర్తింపు విధానం ద్వారా హాజరు జరగాలన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల పర్యవేక్షణపై ఆయా ప్రాజెక్టుల అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. పిల్లల బరువు తీయడంలో నిర్లక్ష్యం వహించకూడదని ఏలాంటి లోపాలు ఉంటే చర్యలు తప్పవన్నారు. అంగన్వాడీల ద్వారా నమోదైన గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగేలా చూడాలని, తద్వారా బాలింతలు, అంగన్వాడీల్లో వందశాతం పిల్లలు నమోదైయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.మహిళలు, పిల్లల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. సఖి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ సమీక్షిస్తూ సఖి కేంద్రాలు మహిళల హక్కులను రక్షించే, వారి భద్రతను మరియు స్వతంత్రతను పెం పొందించే గొప్ప మార్గమని, ఇవి మహిళలు ఏదైనా సమస్యకు గురైనప్పుడు 'ఒకే చోట అన్నీ' గా వ్యవహరిస్తాయని, ఈ కేంద్రాన్ని మహిళలు సద్విని యోగం చేసుకునేలా మహిళల్లో అవగాహన, చైతన్యం కల్పించాలని కలెక్టర్ కోరారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవ నాల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా తీసుకున్న సంగెం మండలం గుంటూరుపల్లి, రాయపర్తి లలో భవన నిర్మాణాలు త్వరి తంగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడ బ్ల్యూ ఓ రాజమణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి,డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### జిల్లా పౌర సంబంధాల అధికారిపి. రాజేంద్రప్రసాద్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 31,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు.గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్య నారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ, సన్న బియ్యం,రేషన్ కార్డుల, పంపిణీ, ఇంది రా జల గిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు, వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు.జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారధులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, డప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కి యాది, కందుకూరి అనిల్, పరమేష్, పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్

### ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సదయ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు, వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ చేయించి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటున్నామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రమాద భీమా ప్రారంభ కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనేక కారణాల వల్ల హామీల అమలు కొంత ఆలస్యమైందని అన్నారు. ఆర్థిక పరమైన విషయాలు, ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించటం, కమిటీలో ఏకాభిప్రాయం రావటం ఇలాంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవటం వల్ల ఆలస్యం జరిగిందని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం చేస్తున్న ఇన్సూరెన్స్ కు అదనంగా సహజ మరణం వర్తించేలా మరో ప్రత్యేక పాలసీ కూడా చేసేందుకు సంకల్పిస్తామని అందుకోసం కమిటీలో చర్చించి ప్రకటన చేస్తామని చెప్పారు. ఒకరిద్దరు సభ్యత్వం లేని వ్యక్తులు తమ కమిటీపై బురద జల్లేందుకు చేస్తున్న ప్రయత్నాలను తాము పట్టించుకోబోమని, హద్దు దాటి ప్రవర్తిస్తే వారికి కర్రుకాల్చివాత పెట్టేందుకు అందరూ కలసిరావాలని కోరారు. తాము ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, ప్రెస్ క్లబ్ సభ్యులకు మేలు చేసే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కార్యక్రమంలో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి లక్ష్మణ్ రావు సభ్యులకు పాలసీ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ల బాధ్యులు గాడిపెల్లి మధు,వల్లాల వెంకటరమణ, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, కోరుకొప్పుల నరేందర్, మట్ట దుర్గాప్రసాద్, గడ్డం కేశవమూర్తి, బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, సంగోజు రవి, రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్ రావు, రవి, రాజేందర్, మెండు రవీందర్, షఫీ, నాగరాజు, చెరుకు వేణుప్రసాద్, బండి పర్వతాలు, విజయ్ కుమార్, హరి,శ్రీధర్, సాల్మన్, వేముల సదానందం, కక్కెర్ల అనిల్ కుమార్, దాసరి ధనుంజయ్, పాషా, ప్రసాదరెడ్డి, రాజు,ప్రెస్ క్లబ్ బాధ్యులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, పొడిచెట్టి విష్ణువర్ధన్, బూర్ల నరేందర్, వలిశెట్టి సుధాకర్, వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా, బాలవారి విజయ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.





## మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**అన్నింట్లో పై చేయి మహిళలదే**

**పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి**



దేవరుప్పుల జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య): స్వయం సహాయక సంఘాలలోని మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఐఏఎస్ అన్నారు. పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డితో కలిసి దేవరుప్పుల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో.. మేఘన స్వయం సహాయక సంఘానికి చెందిన మమత అనే మహిళ 2,60,000 రూపాయలతో.. ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా చర్యలు చేపడుతుందన్నారు. గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఆర్థికంగా ఎవరి పైన ఆధార పడకుండా పది మందికి జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. ఆగస్టు 15 కల్లా ఇలాంటి టీ స్టాల్ లు 50 ఏర్పాటు అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఒకే రకమైన బిజినెస్ కి అలవాటు పడకుండా మార్కెట్ డిమాండ్ కి అనుగుణంగా వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు మహిళలంటే చిన్న చూపు ఉండేదని.. ఆరోజులు పోయి నేడు మహిళల పైనే ఆధారపడే రోజులు వచ్చాయాన్నారు. మహిళలు ఏ పని చేసిన నిబద్దతతో, ఆశయ సాధనతో కష్ట పడుతారని.. అటు ఇంట్లో.. ఇటు వ్యాపారంలో మహిళలదే పై చెయ్యి ఉండాలని.. అందుకే మహిళా సంఘం సభ్యులను వ్యాపార రంగలోకి ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. అనంతరం టీ స్టాల్ లో కలెక్టర్, శాసనసభ్యులు, డి ఆర్ డి ఏ పీడీ తదితరులు కలిసి టీ తాగి.. రుచికరంగా ఉందని వారిని అభినందించారు. ఆ తరువాత వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కలెక్టర్, శాసనసభ్యులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తాటి సురేష్ కుమార్ తహసీల్దార్ ఆడెపు అండాలు అడిషనల్ డిఆర్డిఏ పీడీ వసంత అడిషనల్ డిఆర్డిఓ నూరుద్దీన్ డిపిఎం జాను ప్రకాష్ ఏపీఎం వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేస్తే

# పదవులు తప్పక లభిస్తాయి

**ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మద్దాలి నాగమణి: మంత్రి సీతక్క**

తాడ్వాయి జూలై 31మేజర్ న్యూస్ సూర్య : ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే పదవులు తప్పక లభిస్తాయి అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణఅభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ చేతుల మీదుగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మద్దాలి నాగమణి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం మద్దాలి నాగమణి ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలిపారు.అలాగే నూతనంగా ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన మద్దాలి నాగమణి అభినందనలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు,ఆదర్శాలకు అంకితమై,నీతి ,నిజా యితీ, నిబద్ధత,క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించి,సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని,జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లా వ్యాప్తంగా పార్టీని అన్ని రంగాలలో పటిష్ట పరిచి మరింత విస్తరించడానికి కృషి చేస్తానన్నారు .ఈ సందర్భంగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన మద్దాలి నాగమణి మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ సమావేశాలకు అందుబాటులో ఉండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను నిజమైన అర్హులకు అందజేసేలా కృషి చేస్తానని,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పని చేసి అభివృద్ధి పథంలో నడుపుతానని, కాంగ్రెస్ పార్టీ



అభివృద్ధి కొరకు నా శక్తి మేరకు పని చేస్తానని నన్ను ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి నియామకానికి కృషి చేసిన మంత్రి దనసరి సీతక్క, అలాగే నన్ను అధ్యక్షురాలిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,అలాగే నా పదవి కోసం కృషి చేసిన ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, నా వెన్నంటే నిలిచి, నాకు ప్రతి విషయంలో అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మిత్రులకు పేరు,పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, జయరాం రెడ్డి,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల, గ్రామ నాయకులు,ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ మహా నగరానికి మహర్దశ

**ప్రపంచ పటంలో కలికితు రాయిగా వరంగల్ నగర అభివృద్ధి**

**ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేక చొరవతో మరింత అభివృద్ధి**

**అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ స్కూల్ ఎక్సలెన్సీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు పై సమీక్ష సమావేశం**

**సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, కడియం, నాగరాజు, మేయర్, కలెక్టర్, కమిషనర్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ మహా నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని వారి ఆకాంక్ష మేరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి , కడియం శ్రీహరి , కేఆర్ నాగరాజు , మేయర్ గుండు సుధారాణి లు తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, నగర కమిషనర్ చౌహాన్ బాజ్ పాయ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ కి క్రీడ రంగంలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు.



కావాల్సిన నిధులు, విధులు, జీఓ లపై స్థానికంగా ఎమ్మెల్యేలు అందరూ సమిష్టిగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో హనుమకొండ లోని జైఎన్ఎస్ స్టేడియం ఆవరణలో మొదటి దఫా క్రీడా పాఠశాల తరగతులకు ఏర్పాట్లు ముమ్మరం చెయ్యాలని తెలిపారు. మొదటి దఫా తరగతులకు సంబంధించిన కనీస వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్రీడా పాఠశాల ఏర్పాటు ద్వారా మహా నగరానికి సరికొత్త మహర్దశ వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ జులై 31 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఊకల్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు బేతినేని రంగారావు భార్య సుభద్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందారు.విషయం తెలుసుకున్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆమె పార్ధీవదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.సుభద్ర కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ ఏర్పాటు

### గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంపిపి మాలహల్ రావు




మల్హార్, జూలై 31 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వ సూచన మేరకు, ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆదర్శ కళాశాల అభివృద్ధి కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు.ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, కన్వీనర్ గా కళాశాల ప్రిన్సిపాల్ విజయాదేవి కమిటీ మెంబర్ చైర్ పర్సన్ గా స్వయం సహాయక సంఘ సభ్యురాలు చీగిరి మీనా ఇతర సభ్యులుగా కళాశాల అధ్యాపకులు నరేందర్, రవీందర్, వెంకట్ రెడ్డి, విద్యార్థుల పేరెంట్స్ రాగం రమేష్, రామిడి శ్రీనివాస్, దేవరకొండ వెంకటేష్, చీగిరి సది, తోకల సుధాకర్, జగన్నాధుల సురేష్ లను నియమించడం జరిగింది.ఈ కమిటీ కళాశాలను అభివృద్ధి చేయడానికి కావలసిన నిర్ణయాలు కమిటీలో సభ్యులు చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందని కమిటీ తెలిపారు.


## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



గీసుగొండ జులై 31 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన ఓదెల కుమారస్వామి ఇటీవల గుండెపోటుతో మరణించాడు.కాగా తమ తోటి స్నేహితుడు ఓదెల విజయ్ తండ్రి అకాలమరణం చెందటంతో 2000-2001 బ్యాచ్ పదో తరగతి స్నేహితులు చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చారు. రూ.13వేల నగదు కుమారస్వామి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దౌడు బాబు, స్నేహితులు రాగిరి రాజేందర్,కోల విష్ణు చందర్,కురిమిళ్ళ వేణు,పసుల యుగంధర్, పసుల రమేష్,దౌడు అనిల్,రాజు,వాజిద్ పాషా,ఓదెల కుమార స్వామి, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫినిక్స్ సొసైటీ కాజీపేట ఆధ్వర్యంలో

# ఉచిత పుస్తకాల పంపిణీ



ఏటూరునాగారం. జులై 31.మేజర్ న్యూస్. సూర్య: ఫీనిక్స్ సొసైటీ, కాజిపేట అధ్వర్యంలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లోని 180 మంది విద్యార్థులకు గురువారం రోజున బ్యాక్ టు స్కూల్ విత్ స్మైల్ కార్యక్రమం కింద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు అవకాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చదువులో ముందుకు సాగుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తమవంతు సాయం అందించడంలో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మరింత మద్దతు, సహాయం అందించాలని తమ ఆకాంక్షను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ తో పాటు ఫీనిక్స్ సొసైటీ ప్రెసిడెంట్ జీతు జాన్, సభ్యులు రెమ్యా జీతు, పవన్ కుమార్, ఆశిష్ కమల్, దానం సతీశ్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎండీ అక్బర్, సత్యం, స్వప్న, వట్టం రాంబాబు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.పిల్లల్లో చదువుతో పాటు స్ఫూర్తిని నింపే బ్యాక్ టు స్కూల్ విత్ స్మైల్ వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో బలాన్ని, ఆశను ఇస్తున్నాయని వ్యవస్థాపక సభ్యులు చెప్పారు. సమాజంలో విద్య విలువను



పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరిన్నిసార్లు నిర్వహించబోతున్నామని తెలిపారు.

# బిసి బిల్లు ధర్నాకు అన్ని పార్టీలు సహకరించాలి



**బిసి సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య**

మల్హార్, జూలై 31 మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 5,6,7 న ఢిల్లీ లో జరిగే బీసీ బిల్లు ధర్నాకు అని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని భూపాలపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య నాయి పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం కొయ్యూరు చౌరస్తాలో జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్చార్జ్ విజయగిరి సమ్మయ్య నాయి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలకు పార్టీలన్నీ ఏకతాటిపై రావాలని అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో 42 శాతం బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపారు. ఢిల్లీలో జరిగే బీసీ బిల్లు ధర్నాకు రాజకీయ పార్టీల నాయకులు హాజరై మద్దతు ప్రకటించాలని బిసి బిల్లుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి ఆమోదానికి దేశ రాజధానిలో కలిసినట్టుగా బీసీ బిల్లుకు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర తెలంగాణ మంత్రివర్యులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు అందరు హాజరై బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని మద్దతు తెలపని రాజకీయ పార్టీలకు స్థానిక సంస్థలో బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మండల బీసీ సంఘం నాయకులు కాటారం యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, యాదండ్ల రామన్న యాదవ్, కొడారి చిన్న మల్లయ్య, జంగిడి సమ్మయ్య, యాదొాడ్ల గట్టయ్య, అడ్డూరి తిరుపతి, బాపు, వెంకన్న నరేష్పాల్గొన్నారు.

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



## జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మొక్కలు నాటిన ఏఎమ్మార్ అధికారులు

మల్హర్, జూలై 31 మేజర్ న్యూస్ సూర్య : మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తాడిచర్ల ఓసిపి పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ భూసేకరణ అధికారి మూర్తి, పర్యావరణ అధికారి రామ్ కుమార్ అన్నారు. గురువారం వనమహోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచర్ల లోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ పాటశాల ప్రదానో



పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎమ్మార్ కంపెనీ సూపర్వైజర్స్ నారమల్ల నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే సిబ్బందికి సహకరించాలి

### స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డి ఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, జులై 31,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న శాసనసభ నియోజకవర్గం 099- స్టేషన్ ఘనపూర్ పరిధిలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో గురువారం సమావేశమయ్యారు.ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ఆదేశాలు అలాగే జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఓటరు జాబితా తాజ పరుచట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది ఇంటింటికి వచ్చిన సమయంలో ప్రతి ఒక్కరూ వారి వివరములను సరి చూసుకొని ఏమైన సవరణలు లేదా మార్పులు, క్రొత్తగా చేర్పులు ఉంటే పూర్తి ఆధారములతో సర్వే సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. అలాగే ఆ సర్వేకు సంబంధించిన తేదీలను తాము అధికారిక ప్రకటణల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తెలియచేస్తామని వారు వివరించారు.అలాగే ఒకే బూత్ లో 1200 మంది పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్ లను గుర్తించి మరొక క్రొత్త పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల తరఫున ఒక బూత్ లెవెల్ ఏజెంట్ ( బి.ఎల్.ఏ ) ఉండేలా చూసుకొని ఎన్నికల సంబంధిత కార్యక్రమాలకు సిబ్బందితో సహకరించాలని వారిని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది సీనియర్ సహాయకులు శ్రీప్రియ, కంప్యూటర్ ఆపరేటర్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాటం చేస్తే అరెస్టు చేయడం హేయం

### ఎల్,హెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్




మల్హర్, జూలై 31 మేజర్ న్యూస్ సూర్య : లంబాడీ జాతి ఆత్మ గౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారం కోసం మా తాండ లో మా రాజ్యం అనే నినాదంతో లంబాడీ తాండలను ప్రత్యేక పంచాయితీలుగా గుర్తించాలని తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న లంబాడీల హక్కుల పోరాట సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఎల్. హెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్ అన్నారు. గురువారం కొయ్యూరు పోలీసులు సమ్మయ్య నాయక్ ను అరెస్టు చేసి కొయ్యూరు ఠాణా కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని అనచివేయాలనే అహంకారంతో ఉన్నదని హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు వెరవబోమన్నారు.



## మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ తల్లి దశ దిన కర్మకు హాజరై రాష్ట్ర మంత్రి సీతక్క

తాడ్వాయి జూలై 31మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ తల్లి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు,సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, మాజీ సర్పంచులు బెజ్జూరి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూశబోయిన రవికుమార్,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,సింగిల్ విండో డైరెక్టర్ యాణాల సిద్ది రెడ్డి,యువజన నాయకులు గంట సాయి రెడ్డి,ఎనగంటి నరేష్,మంకిడి ప్రశాంత్,జిల్లా,మండల నాయకులు దాసరి శివానంద్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## మోడల్ స్కూలులో ఆగస్టు2న స్పాట్ అడ్మిషన్స్

స్టేషన్ ఘనపూర్, జులై31,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో 6 నుండి 10 వ తరగతి అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఆగస్టు 2 వ తేదీ శనివారం రోజున స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించబడునని ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పాఠశాలలో సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని నియమించాలి



వర్ధన్నపేట జూలై 31 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని నియమించాలనీ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య. ఆర్ ఎస్ పి రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్. ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు ఈరెల్లి శ్రీనివాస్. తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్. అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బిర్రు కుమారస్వామి ప్రభుత్వాన్ని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో గురువారం అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి విద్య శాఖ మంత్రిని నియమించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో జాప్యం జరుగుతుందని వారు విమర్శించారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖకు మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ విద్యారంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో జాప్యం జరుగుతుందని వారు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణకు వర్షాకాలం శాసనసభ సమావేశంలో ప్రత్యేక చట్టం చేయాలని పెండింగ్ ఉపకార వేతనాలు బెస్ట్ అవైలబుల్ పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యారంగాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



**విద్యార్థులకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు**

**విద్యార్థుల సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించాలి**

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**డిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**

**ఎంజేపీ, కస్తూర్బా పాఠశాలల సందర్శన**

భూపాలపల్లి రూరల్/మొగుళ్ళపల్లి జూలై 31 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడంలేదని విద్యార్థులకు సరైన



వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు అన్నారు. గురువారం మండలకేంద్రం లోని మహాత్మా జ్యోతి రావు పూలే కొరికిశాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతి రావు పూలే పాఠశాలలో నిర్వహణ లోపాలు ఉన్నాయని అదే విధంగా దాదాపు వెయ్యి మంది విద్యార్థులున్న ఈ స్కూల్ లో కరెంట్ తీగలు వేలాడుతున్నాయని, సరైన స్విచ్ బోర్డ్స్ లేవని, నల్లాలకు కంట్రోల్ లేక నీరు వృధాగా పోతుందన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో డైట్ మెనూ ఉంధని కానీ మెనూ ప్రకారం భోజనం తయారు చేయడం లేదని మండిపడ్డారు.జిల్లా కలెకర్ట్ ఈ సమస్యల త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.





## ఘనంగా తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవ సంఘం

# అధ్యక్షులు డర్ర దామోదర్ పుట్టినరోజు వేడుకలు



వెంకటాపురంనూగూరు జులాయి 31 సూర్యా మేజర్ న్యూస్ : రాష్ట్ర అధ్యక్షుల వారి స్వగృహము వి ఆర్ కె పురం గ్రామంలో బీసీ మర్రిగూడెం వాడబలిజ సేవా సంఘం యూత్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవ సంఘం అధ్యక్షులు డార్రా దామోదర్ కి పుట్టినరోజు వేడుకలు ఘనంగానిర్వహించి సాల్వతో సత్కరించి కేకు కట్ చేసి స్వీట్లు పంచి పెడుతూ అధ్యక్షుల వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో గగ్గురి రమేష్, బొల్లె వంశీ, బంధ నాగేంద్ర, పానేం కిషోర్, బొల్లె కిషోర్,గగ్గురి సంతోష్, కుప్ప రామ్ చరణ్, బొల్లె సాయి తేజ, తోట మురళి సాగర్, సాత్విక్, బద్ది రవీంద్ర, కొప్పుల ప్రణయ్, బొల్లె రాకేష్, బొల్లె రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు



## ఏఎంసీ డైరెక్టర్ ను సన్మానించిన

# ఫెర్టిలైజర్ అసోసియేషన్ సభ్యులు



కాటారం, జూలై 31, మేజర్ సూర్య న్యూస్: కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా నియమితులైన మహా ముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోత్ రాజారాం నాయక్ ని గురువారం కాటారం మండల ఫర్టిలైజర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాటారం మండల ఫెర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్ మాట్లాడుతూ జాటోత్ రాజారాం నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండలం ఫెర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు బొమ్మ సమ్మిరెడ్డి, కొత్త రాజేందర్, అల్లాడి చంద్రమౌళి, నిడిగొండ చెన్నకేశవ్, గట్టు రమేష్, సామ బాలచందర్, తోట కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు,

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు



### పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి జులై 31 (మేజర్ న్యూస్): విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి, క్లాసు రూమ్ లను పరిశీలించి విద్యార్థినిలతో తెలుగు, ఇంగ్లీష్ , హిందీ సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థుల తో తెలుగు చదివించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, డిజిటల్ క్లాసు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. 3 వ తరగతి విద్యార్థిని డిజిటల్ స్క్రీన్ లో ఇంగ్లీష్ పదాలను చదువుతుండగా కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల ముమ్మర తనిఖీలు

వెంకటాపురంనూగూరు జులై 31 సూర్య మెజార్ న్యూస్:మావోయిస్టు పార్టీ వారోత్సవాలనే పద్యంలో మండలంలో పోలీసులు ముమ్మర తనిఖీలను చేపట్టారు.ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగూరు క్రాస్ వద్ద ఎస్సై కొప్పుల తిరుపతి రావు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలను చేపట్టారు. మావోయిస్టులు అడవిలో ఉండి హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వం అందించే పథకాలను పొందాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్సైలు సాయి కృష్ణ, తిరుపతి రెడ్డి,సివిల్ మరియు సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి పాల్గొనడం జరిగింది.



# పాఠశాల గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బి.శ్రీనివాస్




స్టేషన్ ఘనపూర్, జులై31,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్, స్టేషన్ ఘనపూర్, శివుని పల్లి పాఠశాలల సముదాయాల సమావేశాలను జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మాని టరింగ్ అధికారి బి. శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ స్కూల్ కాంప్లెక్స్ సమావే శాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన బోధనా పద్ధతులను బోధనోపకరణాలను తయారు చేసుకొని ప్రదర్శనగా ఉంచాలన్నారు. నూతన బోధన పద్ధతులను మెరుగుపరచుకోవడానికి కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. ఉపాధ్యాయులకు సమయపాలన ఎంతో ముఖ్యమని తెలిపారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్య బోధన ద్వారా ప్రతిభావంతు లైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కార్యోన్ముఖులు కావాలని అన్నారు. ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో పనిచేయాలని, విద్యార్థులకు పాఠ్యాంశాలు ప్రణాళిక బద్ధంగా బోధించాలని, అందుకు అవసరమైన టిఎల్ఎం, లెసన్ ప్లాన్లను, వార్షిక ప్రణాళికలను సిద్ధం చేసుకో వాలని పేర్కొన్నారు. సర్కారు బడిలో బోధనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, పాఠశాల స్థాయిలో పటిష్టమైన పునాదులు వేయడానికి బోధనలో ఉత్తమ పద్ధతులను అనుసరిస్తున్నాయని, 2025 –26 విద్యా సంవత్సరంలో అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు విద్యాశాఖ మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారుల పర్యవేక్షణలో నిర్వహించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు 100శాతం హాజరు కావాల్సి ఉంటుందని, ప్రతి కాంప్లెక్స్ సమావేశం ముగిసిన వెంటనే తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ లో కాంప్లెక్స్ హెచ్ఎం ఆధ్వర్యంలో మీటింగ్ మినిట్స్ లను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన టీచర్లకు మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్ సర్టిఫికెట్ జనరేట్ చేయబడుతుందని, పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఎంఈఓ లు కాంప్లెక్స్ హెచ్ఎంలు ఉపాధ్యాయులకు అంద చేయవలసి ఉంటుందన్నారు. అలాగే పాఠశాల పరిధిలో నిర్వహిస్తున్న గ్రంథా లయాలను విద్యార్థిని విద్యార్థులు సమర్ధవంతంగా వినియోగించుకునేలా ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల వద్ద ఉన్న పాత పుస్తకాలను గాని లేదా నూతన పుస్తకాలను గాని గ్రంథాలయానికి డొనేట్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్ ,కుసుమ రమేష్, కాంప్లెక్స్ సెక్రటరీలు సోమనారాయణ, శ్రీధర్, మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది గిరి లవన్ శ్రీలత జ్యోతి వెంకటేశ్వర్లు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినడాక్టర్ సీతామాలక్ష్మి

**నెల్లికుదురు జూలై 31 మేజర్ న్యూస్(సూర్య)**



మండల కేంద్రంలోనిశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురువారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన, యంత్ర ప్రతిష్ట,సుబ్రహ్మణ్య, నవగ్రహ,వాసవిమాత ప్రతిష్టదేవాలయ సంప్రోక్షణ అనంతరంమాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరంఆమె మాట్లాడుతూ స్వామివారి కృపతో మండల ప్రజలకు సుఖసంతోషాలుకలగాలని ఆకాంక్షించారు.వారి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, వీరగాని మల్లేశం గౌడ్,బత్తిని అనిల్ గౌడ్,గొట్టుముక్కుల ఆది రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, హెచ్ అశ్విన్, సలుగు శ్రీనివాస్, గొట్టిముక్కుల సంతోష్ రెడ్డి పొన్నం రాము, కందగట్ల వెంకటేష్, కొమురెల్లి(కేకే), రత్నపురం వెంకటేష్,ఎడ్ల మహేష్,యాద రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్..

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.

## తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

**కేసముద్రం, జూలై 31:**

గిరిజనుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో గురువారం తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...గిరిజను లందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుంద న్నారు.గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్ అని, పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని పాటలు పాడుతూ, గిరిజన నృత్యం చేసిన గిరిజన మహిళలు, గిరిజనుల తో కలిసి ఎమ్మెల్యే మురళి నాయక్ గోధుమ బట్టలు నెత్తిన పెట్టుకుని వారితో మమేకమయ్యారు.ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని, శ్రావణ మాసంలో గిరిజన మహిళలు అంతా కలిసి ఘనంగా నిర్వహించుకునే తీజ్ పండుగ గిరిజన సంస్కృతికి నిదర్శనం అన్నారు. ప్రకృతి తమను చల్లగా చూడాలని కోరుకున్నారు.పూలను, ప్రకృతి ని ఆరాధిస్తూ పండుగలు జరుపు కోవటం మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా మారిందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా,మండల,పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తండావాసులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన

# కాంగ్రెస్ నాయకుడు మట్ల విష్ణు యాదవ్

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**హసన్పర్తి, జులై 31, మేజర్ న్యూస్ (సూర్య).**

హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో ఇట ీవల అనారోగ్యంతో చిర్ర ప్రభాకర్ మరణిం చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మట్ల విష్ణు యాదవ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి, గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం గ్రామంలోని సమస్యలను గ్రామ పెద్దమనుషులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలోని వృద్ధుడు జంగా చేరాలు ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట గ్రామస్తులు భాష బోయిన ఓదెలు గొర్ల కాపరి సంఘం మండల అధ్యక్షుడు జేఏసి ఉద్యమకారు జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్, , ఉప సర్పంచ్ చిర్ర తిరుపతి, మాజీ సర్పంచ్ సప్న తిరుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రణధీర్ రెడ్డి గుంపుల,భాష బోయిన రాజయ్య,నక్కరాజు,గొర్ల కాపరి సంఘం కార్యదర్శి యాదవ కుల పెద్దమనిషి మర్రి రాజయ్య,జంగా రమేష్,గిన్నార బిక్షపతి, మేక కరుణాకర్ రెడ్డి, రాజు, మహేష్,రాజు కుమార్, చిర్ర వినయ్ పాల్గొన్నారు.



## కడవెండి గ్రామానికి చెందిన గువ్వల ప్రవీణ రాణి

## నా ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఎవరికైనా కనిపిస్తే అప్పగించగలరని మనవి

**దేవరుప్పుల జులై 31 మేజర్ న్యూస్ (సూర్య):**

ఓ విద్యార్థిని తన ఒరిజినల్ సర్టిఫికెట్లు తమ గ్రామం కడవెండి నుండి దేవరుప్పుల మండల కేంద్రానికి వెళుతుండగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయాయని, దఇన్ని సంవత్సరాలు కష్టపడి చదివి ఉద్యోగం సాధించడానికి సర్టిఫికెట్లు పొందానని ఆ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఎక్కడో వ డి పో యే ం న రి కి ఆవేదనకు గురయ్యారు. ఆచూకీ కోసం గురు వారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. వివరా ల్లోకి వెళితే.. దేవ రుప్పుల మండల ంలోని కడవె ండి గ్రామానికి చెందిన గువ్వల ప్రవీణ రాణి తండ్రి సోమయ్య అను విద్యార్థిని తన ఒరిజినల్ సర్టిఫికెట్లైన టెన్త్ మెమో, ఇంటర్ మెమో, డిగ్రీ మెమో, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఒకటో తరగతి నుండి డిగ్రీ వరకు ఉన్న ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు, డిగ్రీ పూర్తి చేసిన టీసీ తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లు ఒక కవర్ లో భద్రపరచుకొని ఆన్లైన్ అప్లికేషన్ చేయడానికి జూలై 24వ తేదీన కడవెండి గ్రామం నుండి దేవరుప్పుల మండల కేంద్రానికి వెళ్లడానికి కడవెండి నుండి సీతారాంపురం స్టేజ్ వద్దకు ఒక ఆటోలో వచ్చి అక్కడి నుండి మరొక ఆటోలో దేవరుప్పుల మండల కేంద్రానికి బయలుదేరి వెళుతుండగా మార్గం మధ్యలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉన్న కవర్ ఎక్కడో పడిపోయినదని, ఆ రోజు తను ప్రయాణం చేసిన రోడ్డు మార్గంలో వెతికానని తెలిసిన వారిని కూడా అడిగానని అయినా తన ఒరిజినల్ సర్టిఫికెట్ల ఆచూకీ తెలియలేదన్నారు. పరిసర ప్రాంత వాసులను తనకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు అప్పగించి మేలు చేయగలరని కోరుతున్నానని తెలిపారు. ఒకవేళ నా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎవరికైనా కనిపిస్తే ఈ ఫోన్ నెంబర్ కు 8790185421 ఆచూకీ తెలుపగలరని మనవి చేస్తున్నానని వేడుకున్నారు.



## పాలకుర్తి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తిచేసి మత్స్యకారులను ఆదుకోవాలి

### తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తరాల చంద్రబాబు



**పాలకుర్తి జులై 31 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తిచేసి మత్స్యకారులను ఆదుకోవాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తరాల చంద్రబాబు మునిగెల రమేష్ అన్నారు. గురువారం పాలకుర్తి రిజర్వాయర్ పనులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్న ఏలే పాలకులు రిజర్వాయర్ పనులను పట్టించుకోవడంలేదని అన్నారు. 2008లో శంకుస్థాపన జరిగి పనులు నత్తనడకన నడుస్తుందని 2019లో చెరువుకు గండి తీయడం వల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఏడాదికి సుమారు 20 లక్షల రూపాయలు పాలకుర్తి సొసైటీ మత్స్యకారులు నష్టపోయారని అన్నారు రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తే కింద ఉన్న గ్రామాలలో రైతులతో పాటు పాలకుర్తి సొసైటీ మత్స్యకారులతో పాటు మండల మత్స్యకారులు బాగుపడతారని వారికి కొంతైనా ఉపాధి దొరుకుతుందని అన్నారు రిజర్వాయర్ పూర్తి అయితే మండలంలో చేపలు ఉత్పత్తి పెరుగుతుందని తద్వారా ఆరోగ్యకరమైన చేపల ఆహారం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు అలా కాకుండా ఏండ్లు గడుస్తున్నా కూడా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు కావున స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గారు స్పందించి రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని కోరారు లేని పక్షంలో మత్స్యకారులు తోపాటు రైతాంగాన్ని కలుపుకొని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దాసరి మధు, పంగ సైదులు, నీరటి సోమయ్య, మొగిలి వేణు, మోకాటి యాదగిరి, నారబోయిన రాజు, దేశబోయిన అశోక్, దేశబోయిన ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుళ్లిపోయిన కూరగాయలతో భోజనమా ?

- హాస్టల్ వార్డెన్ కట్టయ్య పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీడీవో గుండె బాబు
- బీసీ హాస్టల్ అకస్మిక తనిఖీ
- హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి





**కమలాపూర్ జూలై 31 మేజర్ న్యూస్ సూర్య :-**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను ఎంపీడీవో గుండె బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కూరగాయలు ఉల్లిగడ్డలు పాడైపోయి ఉండడంతో వార్డెన్ కట్టయ్య పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తే తగదని హెచ్చరించారు. కాలం చెల్లిన వంట సామాగ్రిని వాడకూడదని సిబ్బందికి సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. హాస్టల్ పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వార్డెన్ కు సూచించారు. విద్యార్థులకు వాలీబాల్, షటిల్ కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ బడులను,హాస్టల్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ హాస్టల్ పై తల్లితండ్రులకు నమ్మకం నమ్మకలిగేలా హాస్టల్ ను మెరుగుపర్చేందుకు హాస్టల్ లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకె ళ్తానని అన్నారు. మరొకసారి హాస్టల్ ను సందర్శిస్తానని అప్పటిలోగా గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని వార్డెన్ కట్టయ్య ను కోరారు.

# జాతీయ స్థాయి తైక్వాండో లో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు..



**కేసముద్రం జూలై 31:**
తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మహబూబాబాద్ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఈ నెల 25 నుంచి 27 వరకు విజయవాడ లోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో తెలంగాణా రాష్ట్ర జట్టు తరపున పాల్గొని అండర్ 14 విభాగం లో షేక్ సదా ఖత్ అలీ,పి.తనిష్క్ తేజ్,పి.కనిష్క్ తేజ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సాధించిన మెడల్స్ పట్ల మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ జి. శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా పీఈటీ నసీరుద్దీన్ మాట్లాడుతూ..భవిష్యత్తులో మరిన్నివిజయాలు సాధించి మహబూబా బాద్ జిల్లా కు, తెలంగాణ రాష్ట్రనికి గొప్ప పేరు తెచ్చే క్రీడాకారులు అవుతారని అన్నారు.ఈ సందర్భంగా స్కూల్ స్టాప్ క్రీడాకారులకు,పీఈటీ నసీరుద్దీన్ కు అభినందనలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సర్వే..



**కేసముద్రం, జూలై 31:**
ఏఐసీటీయు కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యం లో గురువారం మండలంలోని తాళ్ల పూసపెల్లి, గాంధీనగర్, కల్వల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సర్వే చేశారు.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు హైస్కూల్ వంట బిల్లులు ఆరు నెలల నుండి పెండింగులో ఉన్నాయని, అదేవిధంగా కోడిగుడ్ల బిల్లులు సైతం పెండింగ్ లో ఉన్నాయని, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా ప్రభుత్వం డబ్బులను పెంచాలని అన్నారు. ఇంతే కాకుండా కలువల పాఠశాలలో వంట గదులు లేవని వాటిని తక్షణమే నిర్మించాలని ఆయన అన్నారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వము వంటలు వండడానికి ఉచిత గ్యాస్ లు ఇవ్వాలని,వీటి సాధన కొరకు మధ్యాహ్న భోజనం వంటలు చేసే కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాలని కంచ వెంకన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటి యు జిల్లా కమిటీ సభ్యులు ధారావత్ రమేష్ ,మధ్యాహ్న భోజనం వంట వండే కార్మికులు యాదమ్మ,టి. స్వాతి,తేలుకుంట్ల రజిత, ఎల్లె శోభ,కత్రోజు శ్రీలత,జి సుజాత, ఎస్ జ్యోతి, కుంట లక్ష్మి, గాడి పెల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్లు ఆలస్యం



**ఆత్మకూరు జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య):**
ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంతో పాటు పలు గ్రామాలలో ఆసరా పింఛన్లు ఎప్పుడు ఇస్తారో తెలియక ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటలు వేచి చూసిన రాకపోవడంతో వృద్ధులు వికలాంగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఆధారం లేని వారికి సకాలంలో దక్కాల్సిన ఆసరా పింఛన్ ఆలస్యం అవుతుంది. ప్రతినెల పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో పింఛన్ దారులు ఆవేదన చెందుతున్నారు. రెండు మూడు నెలలు పాటు లబ్ధిదారులు పింఛన్ సొమ్ముకు నోచుకోని పరిస్థితులు కూడా ఉన్నాయి. నిర్దిష్ట సమయం అంటూ లేకపోవడంతో పింఛన్దారులు అయోమయంలో పడుతున్నారు. ఎప్పుడు ఇస్తారో తెలియని స్థితిలో ఉన్నారు. ఆసరా పింఛన్లు అందజేయడంలో ప్రతిసారి ఇదే పరిస్థితి. ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అడిగితే పట్టించుకునే నాథుడే లేరు. అధికారులు స్పందించి సరైన సమయంలో పింఛన్లు అదేవిధంగా చూడాలని పింఛన్ దారులు అధికారులను వేడుకుంటున్నారు.



# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..

## తాళ్ల పూసపల్లిలో సీసీ రోడ్డు ,సైడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్..



**కేసముద్రం, జూలై 31:**
గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు.అనంతరం గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత ,అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటీ కొమురయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బండారి సత్తయ్య,కార్యదర్శి శీలం యాకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల రాములు,పెటెరి వెంకన్న, కాలేరు వెంకన్న,మాజీ సర్పంచ్ కందుకూరి దాసు, రవి ,నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ లో కొత్త డిపాజిట్, రుణ పథకాలను సద్వినియోగం చేసుకోండి..

## త్వరలో మార్కెట్ ఆవరణలోకి బ్యాంకు మార్పు.. బ్రాంచ్ మేనేజర్ చైతన్య వెల్లడి..

**కేసముద్రం, జూలై 31:**
గ్రామీణ అభివృద్ధి కి కృషి చేస్తున్న వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో ఆకర్షణీయమైన డిపాజిట్, రుణ పథకాలను ప్రవేశ పెట్టిందని కేసముద్రం డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ చైతన్య తెలిపారు. గురువారం బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంఘాల సంవత్సరం - 2025 పురస్కరించుకుని 8.4 శాతం అధిక వడ్డీని అందిస్తున్నామని తెలిపారు. ఈ వడ్డీ ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే అధికంగా ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే తమ బ్యాంకు ఆఫీసును స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం కింది ఫ్లోర్ లోకి మార్చబోతున్నట్లు తెలిపారు. బాలల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని "బాలవికాస నెలవారి పొదుపు పథకం"ని ప్రారంభించినట్లు తెలిపారు. నెలవారీగా చిన్న మొత్తాలు పొదుపు చేస్తూ, భవిష్యత్తులో పిల్లలకు అవసరమయ్యే ధనాన్ని సిద్ధం చేసుకునేలా ఈ పథకం రూపొందించినట్లు తెలిపారు. ఏడాదిలోపు పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండే ఈ పథకంలో 1 సంవత్సరం నుంచి 10 సంవత్సరాల వరకు పొదుపు కాలం ఎంచుకునే వీలుందని, ఇందులో 7.50 శాతం వార్షిక వడ్డీ లభిస్తుందని తెలిపారు. ఇక ఆభరణాలపై బంగారం విలువ మీద 90 శాతం వరకూ రుణం మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. గృహ నిర్మాణం, కొనుగోలు, మరమ్మతుల కోసం గృహ రుణాలను కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ భూమిని తాకట్టుపెట్టుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య కోసం రుణాలను అందించే ఎకైక బ్యాంకు తమదేనని అన్నారు. గూగుల్ పే, ఫోన్ పే, మొబైల్ బ్యాంకింగ్, లాకర్ సౌకర్యం సైతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు, రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులు ఇలా ప్రతి వర్గానికీ ఉపయోగపడేలా ఈ పథకాలను రూపొందించినట్టు బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. సహకార రంగం గ్రామీణ జీవితానికి దిక్సూచిగా ఈ పథకాలు ఆర్థిక స్థిరత్వాన్ని తీసు కొచ్చేందుకు తోడ్పడతా యని, గ్రామీణ ప్రజలు వీటిని వినియోగించుకుని ప్రయోజనం పొందాలని బ్రాంచ్ మేనేజర్ కోరారు.

## విప్లవ ఉద్యమంలో నిబద్ధత కలిగిన కమ్యూనిస్ట్

# కార్యకర్త కామ్రేడ్ లింగన్న

### -కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య.



**బయ్యారం, మేజర్, న్యూస్ సూర్యజులై 31.**
విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా కామ్రేడ్ లింగన్న పని చేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతు కామ్రేడ్ లింగన్న తన 20వ సంవత్సరంలోనే పార్టీలో చేరి పూర్తి కాలం కార్యకర్తగా పని చేశాడని,కొద్ది రోజుల్లోనే ప్రతిఘటనా దళాల్లో చేరడని,తన క్రమశిక్షణ,దృఢదీక్షతో దళ కమాండర్ స్థాయి బాధ్యతలు నిర్వహించాడని వక్తలు కీర్తిం చారు. క్రమ క్రమంగా ఎదిగి రాష్ట్ర నాయకుడి అయి పార్టీలో సిద్ధాంత పరంగా తన అధ్యయ నాన్ని అభివృద్ధి చేసుకున్నాడని వారు అన్నారు. రాజకీయాలలో నిలకడగా సుదీర్ఘ కాలం ప్రయాణించి క్రమ శిక్షణకి మారు పేరుగా మారాడన్నారు. పార్టీ విధానాలను ఉక్క క్రమశిక్షణ గల సైనికుని వలే అమలు చేశాడనీ,ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూములు గిరిజన ప్రజలకే దక్కాలని పోరాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అడవి చట్టాలకు వ్యతిరేకంగా పోడు రైతులను ఏకం చేసి వాటి రక్షణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి అహర్నిశలు కృషి చేశాడని,అందుకే కామ్రేడ్ లింగన్న భూమిలో విత్తనంలా ప్రజల గుండెల్లో హత్తుకుపోయాడని వారు తెలిపారు. రోళ్లగడ్డ లోని పండగట్టులో పోలీసులు లింగన్న దళంపై కాల్పులు చేయగా లింగన్న కాలికి తూటా తగిలి తప్పించుకోలేకపోయాడని, క్షతగాత్రుడయిన లింగన్న ను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు మాటలు చెప్పారని వారు విమర్శించారు. అధికార మార్పిడి జరిగి 70 సం.లు గడిచినా ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పాలకవర్గాల ఉన్నాయని,నేటి బీజేపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులకు, భూస్వాములకి,కోటీశ్వరులకి ఊడిగం చేస్తుందని వారు దుయ్యబట్టారు. ప్రజల హక్కులను కాలరాస్తున్న క్రమంలో,ప్రశ్నించిన వారిని నిర్బంధిస్తు,ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రతిఘటనా పోరాట యోధుడు కా. లింగన్న కి ఇచ్చే నిజమైన నివాళి వారు అన్నారు. ఈ సంతాప సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా. జెవి చలపతిరావు, కా. కే. గోవర్ధన్, కా. గౌని ఐలయ్య లు ప్రసంగించారు. వర్ధంతి కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల వెంకన్న, మోకాళ్ళ మురళీ కృష్ణ,బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, జడ సత్యనా రాయణ, ఊకే పద్మక్క, పుల్లన్న, సక్రు, లింగ్యా, శ్రీశైలం,గుజ్జు దేవేందర్, శివ్వా రపు శ్రీధర్, తుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి..

## సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి జల్లె జయరాజు..



**కేసముద్రం, జూలై 31:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ టౌన్ శాఖ సమావేశం ఎండి యాకూబ్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిర ఇండ్ల పథకంలో చాలామందికి ఇండ్లు మంజూరైనాయి కాని అర్హులైన వారికి కాకుండా ఇండ్లు ఉన్నవాళ్లకు సైతం ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు. కొన్నిచోట్ల అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన సందర్భాల్లో సైతం తప్పులు దొర్లాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు,నాయకులు స్పందించి అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇల్లు నిర్మించుకున్న వారందరికీ తక్షణమే ఇంటి బిల్లులు మంజూరు చేయాలని, ఇండ్లు మంజూరై ఇల్లు నిర్మించుకోలేని నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పుగొండ సావిత్ర,షేక్ మహబూబ్ బాషా, దాసరి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 31.**
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం బయ్యారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్లో మండల తాహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డుల పంపిన కార్యక్రమంలో 29 పంచాయతీలలో గల 26 రేషన్ షాపుల పరిధిలో అర్హులైన 647 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల అవసరాలను విస్మరించిందని రేషన్ కార్డు లేక అనేకమంది పేద ప్రజలు రేషన్ పొందలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలోని అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరి తెచ్చుకున్నారని,ప్రభుత్వానికి అండగా మహిళలు నిలవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇండ్లు వస్తాయని, ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం మరో మూడు సంవత్సరాల కాలంలో అందరికీ ఇండ్లు ఇచ్చి తీరుతామని తెలిపారు. అనంతరం మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద అర్హులైన వారికి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మూల మధూకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి,సూరం సుధాకర్ రెడ్డి,జులకంటి సీతారాం రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,రాసమళ్ళ నాగేశ్వరరావు,బీజ్జా వెంకటేశ్వర్లు,సనప సోమేష్,ఆర్ఐలు ఉపేందర్,సందీప్,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,లక్ష్మి నారాయణ,రికార్డ్ అసిస్టెంట్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా కోరలలో ఆత్మకూరు చెరువు

**ఆత్మకూరులో చెరువు కట్ట కిలోమీటరు సాగునీరు డొప్పెడు**

**చెరువు కట్ట మాత్రం కామారం రోడ్డు వరకు కిలోమీటరు పొడవుంటుంది**

**నీళ్లు మాత్రం మూడు గజాల వెడల్పుతో కట్ట పొడవు కాలువ వలె ఉంటుంది .**

**200 ఎకరాల విస్తీర్ణం మాగాని పంట**

**రభీ ఖరీఫ్ రెండు పంటలు పండే కెపాసిటర్ ఈ చెరువు**

**అధికారుల దృష్టిలోపం వలన చెరువు పూర్తిగా కబ్జా కోరలలో చిక్కుకున్నది పట్టించుకోని సంబంధిత అధికారులు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్పందించాలి.ఆశతో చూస్తున్న రైతులు**



**ఆత్మకూరు జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య):**
ఆత్మకూరు మండల కేంద్రంలోని రాజా కుంట చెరువు( రాయకుంట చెరువు) పూర్తిగా కబుజా కోరలలో చిక్కుకున్నది. ఈ చెరువు కింద రెండు వందల ఎకరాల మాగాని రెండు పంటలు పండే విస్తీర్ణం ఉన్నది. కానీ చెరువు మాత్రం కబ్జాకు గురై నడి చెరువులో వ్యవసాయ బావులు తవ్వుకొని ఇదే చెరువులో పంటలు పండించుచున్న కబ్జాదారులు. సంవత్సరానికి రెండు పంటల చొప్పున పండించుకుంటున్నారు. చెరువు కట్ట మాత్రం కామారం రోడ్డు వరకు కనీసం కిలోమీటర్ పొడవు ఉన్నది కట్ట పొడవునా మూడు గజాల వెడల్పు కాలువలే నీరు ఉంటుంది. ఈ నీరు ఈ చెరువు కింద రెండు వందల ఎకరాల మాగాని విస్తీర్ణం సరిపోక అనతి కాలంలోనే పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఈ చెరువు చరిత్రలో కిలోమీటర్ పొడవు ఉన్న కట్ట దొరవారి గుర్రాలను నడిపించే చింతల తోట తూర్పు గానూ, ఉత్తరం బ్రాహ్మణపల్లి కి వెళ్లే రోడ్డుకు ఉన్నటువంటి భైరవుని వరదాక నీరు నిండి ఉండేది ఆత్మకూరు గ్రామ శివారు మంచినీళ్ల బావి ప్రతి సంవత్సరం నిండి అలుగు బారేది. ఈ చెరువుకు పడమర నిరంతరం ఆత్మకూరు గ్రామ ఇండ్ల వరకు నీరు నిండి ఉండేది . ఇంతటి ఘనకీర్తి ఉన్న చెరువు ప్రస్తుతము గొర్లు మేకలు గొడ్డు గోదా తాగడానికి నీళ్లు లేకుండా ఎడారిలా మారిపోతుంది. ప్రతి సంవత్సరము దసరా పండుగకు భైరవుని విగ్రహం దగ్గర జమ్మి కొమ్మ పూజ జరిగేది.ఇలాంటి చెరువు పూర్తిగా కబ్జాకు గురై పంట పొలాల కు నిలయమైనది.ఈ చెరువులో సమృద్ధి అయిన నీటి నిలువలు ఉంటే రభీ పంటలు ఖరీఫ్ పంటలు సమృద్ధిగా పండేవి . ప్రతి జూలై మాసంలోనే వరి నార్లు పోసుకుందురు, వరి నాట్లు వేసుకొని సమృద్ధిగా పంటలు పండించేవారు. ప్రస్తుతము 2 వందల ఎకరాల విస్తీర్ణంలోని రైతులు నీరు లేక వరి నార్లు పోసుకోలేక సరియైన సమయానికి వరి నాట్లు వేసుకోలేక పంటకాలం మించిపోయి సరైన పంట రాక పెట్టుబడి ఎక్కువై దిగుబడి లేక పోయేసరికి రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరియు జిల్లా కలెక్టర్ సరియైన సర్వే చేసి ఈ చెరువు కబ్జాదారుల కోరల నుండి విడిపించి ఈ చెరువు కట్టను ఎత్తుగా పోసి రాయకుంట చెరువును కాపాడుతారని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు





# రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనల బోర్డులు ఏర్పాటు

**సిఐ ఆర్ సంతోష్**




**ఆత్మకూరు, జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య ):**
ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ఆర్ సంతోష్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కీలక చర్యగా, బుధవారం ఎస్సై పి. తిరుపతి మరియు కె. శ్రీనివాస్ సిబ్బంది కలిసి సంయుక్తంగా జాతీయ రహదారి 163 పై నాలుగు ప్రమాద సూచిక బోర్డులు మరియు ఒక డివిజన్ పాయింట్ బోర్డును ఏర్పాటు చేసారు. ఈ బోర్డులు ఏర్పాటు చేయబడిన ప్రాంతాలు క్రింది విధంగా ఉన్నాయి.1. దర్గా సమీపంలో అత్మకూరు,2. పత్తిపాక క్రాస్ రోడ్డు వద్ద,3. నీరుకుళ్ళ మలుపు వద్ద,4. కటక్షాపూర్ వంతెన వద్ద. ఏర్పాటు చేస్తూ ఈ సందర్భంగా సీఐ ఆర్. సంతోష్ మాట్లాడుతూ ఈ సూచికా బోర్డుల ద్వారా డ్రైవర్లకు స్పష్టమైన సమాచారం తెలియడం వల్ల ప్రమాదాలను తగ్గించే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రమాద ప్రాంతాలను గుర్తించి ఇటువంటి చర్యలు తీసుకోనున్నామని సూచనప్రాయంగా వివరించారు.

# ముదిరాజులకు న్యాయం చేయాలి వినతి

**బీసీ ఏ కు వెంటనే మార్చాలి**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి**

**దంతాలపల్లి,జూలై 31 (సూర్య న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జనాభాలో ముదిరాజ్ సామాజిక వర్గం అధికంగా ఉందని ప్రభుత్వ ఇటీవల చేసిన సర్వేలో స్పష్టంగా నిర్ధారించబడింది. అయితే అధికంగా ఉన్నప్పటికీ, రాజకీయ, కార్పొరేషన్ లలో ప్రాతినిధ్యం పరంగా మాకు అన్యాయం జరుగుతుందని న్యాయం చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ముదిరాజ్ సంఘం నాయకుల హైదరాబాదులోని ఆయన నివాసంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, మహబూబాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్, అభయ హస్తంలో, ముదిరాజ్ సామాజిక వర్గంకు న్యాయం చేస్తామని పేర్కొన్న విధంగా, ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఏ కి మార్చే దీర్ఘకాలిక డిమాండును నెరవేర్చాలని కోరారు.రాష్ట్రంలో ముదిరాజ్ కులం అధికంగా ఉన్నప్పటికీ తగిన గుర్తింపు లేదని,కార్పొరేషన్ చైర్ పర్సన్ నియామకాలు, ముదిరాజ్ లకు కనీసం ఐదు కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవులు కేటాయించాలిని,కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముదిరాజ్ నాయకులను వివిధ కార్పొరేషన్లలో డైరెక్టర్లుగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లుగా నియమించాలని,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీలో జరుగుతున్న నియామకాలలో ముదిరాజ్ లకు గణనీయమైన ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని కోరారు.కార్యక్రమంలో సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్టు



**తరిగొప్పుల జూలై 31 మేజర్ న్యూస్ సూర్య**
మండలంలోని అక్కరాజుపల్లి క్రాస్ వద్ద వాహనాలు తనికి చేస్తుండగా జనగామ నుంచి హుస్నాబాద్ వైపు వెళ్తున్న సంతోష్ పాండ్య ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గంజాం జిల్లా సూర్య నాగ గౌరీ శంకర్ రోడ్ అనే గ్రామానికి చెందిన వ్యక్తి అతని స్నేహితుడు శివరాం, ఇద్దరు వ్యక్తుల నుంచి రెండు కిలోల బ్యాగులు ఐదు మొత్తం పది కిలోలు వాటి విలువ ఐదు లక్షల విలువగల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు శివరాం డాక్వ పారిపోయాడు విషయం తెలుసుకున్న సీఐ సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై ,

# దుర్భరమైన పరిస్థితుల్లో పాలకుర్తి "సోమనాథ కళా క్షేత్రం"

**పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమనాథ కవి స్మృతి వనాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ శ్రేణులు.!**

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా సోమనాథ కవి స్మృతి వనం**

**పశువుల కొట్టంగా నిలిచిన సోమనాథ కవి స్మృతి వనం**

**పట్టించుకోని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, అధికారులు..**



**పాలకుర్తి జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రం లో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో ఉన్న సోమనాధుని స్మృతి వనాన్ని పాలకుర్తి మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మరియు మండల నాయకులతో సందర్శించి, చీపుర్లతో శుభ్రం చేసి సోమనాథ కవి విగ్రహానికి పాలతో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఐదు కోట్ల రూపాయలతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభివృద్ధి చేశరని,పాలకుర్తి అభివృద్ధే ధ్యేయంగా కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి టూరిజం హబ్ గా తీర్చి దిద్దిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుదే అని అన్నారు. ఈలాంటి పుణ్యక్షేత్రమైనటువంటి సోమనాథ కళాక్షేత్రం వద్ద అసాంఘిక (మద్యం %డ% ధూమపానాలు) కార్యక్రమాలు చేస్తూ కిటికీలను,డోర్లను ధ్వంసం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకొని ఆ కళాక్షేత్రానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,నాయకులు బానోత్ మహేందర్ నాయక్, దొంత మల్ల గణేష్,లాకావత్ వెంకట్ నాయక్, యాకుబ్ నాయక్,కోల నారాయణ,లాకావత్ సురేష్ నాయక్,మామిండ్ల శోభన్ బాబు, కందుకూరి రాజేంద్ర చారి,కీర్తి రాజకమల్, ఉప్పల సాయి,ఎండీ రాజ మహమ్మద్,శ్రవణ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గోన్నారు.



# మిషన్ భగీరథ నీటితో తీరనున్న త్రాగునీటి సమస్య..

**.- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవతో. తీరనున్న నీటి కొరత**

**- ఎం జె పి గర్ల్స్ బిసి రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత**



**- ఆత్మకూరు జులై 31, మేజర్ న్యూస్ (సూర్య):**

మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎండాకాలం వస్తే తీవ్రమైన నీటి కొరత ఏర్పడడంతో విద్యార్థులు కనీస అవసరాల కోసం నీటి సమస్యతో సతమతమవుతుంటే గుర్తించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తనదైన శైలిలో స్పందించి మిషన్ భగీరథ పైపులైన్ మంజూరు చేయించారు. ఆత్మకూరు మండలం పెద్దాపురం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు కనీస నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడుతుండేవారు. ఈ విషయాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి 3 లక్షల 75 వేల తో మిషన్ భగీరథ పైపులైను గురుకుల పాఠశాల వరకు వేస్తున్నారని ప్రిన్సిపాల్ దామెర అనిత తెలిపారు. దీనితో విద్యార్థులకు ఉన్నటువంటి నీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతుందని ప్రిన్సిపాల్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు



# బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తండ్రి తీగల సోమయ్యకు పరామర్శ

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి**



**దేవరుప్పుల జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ తండ్రి తీగల సోమయ్య (70) గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత సమస్యతో జనగామ జిల్లా కేంద్రంలో ప్రీతి కిడ్నీ సెంటర్ లో శస్త్ర చికిత్స జరుగగా గురువారం హాస్పటల్ కు వెల్లి తీగల సోమయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి సీనియర్ నాయకులు కారుపోతుల భిక్షపతి కోతి ప్రవీణ్ వంగ అర్జున్ శీల తిరుమలేష్ యాదవ్ చింత పరుశరాములు తునికి యాకయ్య తదితరులు.

# విద్యార్థులు గణితంపై పట్టు సాధిస్తే ఉన్నత స్థాయికి చేరవచ్చు

**పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్**



**దేవరుప్పుల జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య):**

విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారనిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ అన్నారు.



గురువారం దేవరుప్పుల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించారు. పాఠశాల మధ్యాహ్న భోజన రికార్డులను ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు యూనిట్ ప్లాన్లు ఇతర రికార్డులను తనిఖీ చేసారు. పాఠశాలలో త్రాగునీటి వసతిని చేతులు శుభ్రపరచుకునే కుళాయి నీటిని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో అనేక విషయాలు మాట్లాడారు. విద్యార్థులు ఏ సమయంలో నిద్ర లేస్తారు ఉదయం సాయంత్రం ఏ సబ్జెక్టులు చదువుతారు మొదటి ఎఫ్ఏ పరీక్షలలో ఎన్ని మార్కులు వచ్చాయి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. గణితంపై విద్యార్థులు ఎక్కువ దృష్టి పెట్టి సాధన చేయాలని భవిష్యత్ చదువుకు అది ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల డైరీలను పరిశీలించి వాటిని రోజూ చక్కగా అనుసరించాలని సూచించారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమఫలితాలు సాధించాలని, జిల్లా స్థాయి ర్యాంకులు పొందేలా చదవాలని ప్రేరణతో కూడిన సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల ఎంపిడివో తాటి సురేష్ కుమార్ ఎంఈవో జి. కళావతి కలెక్టర్ వెంట ఉన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు రేఖ రంజిత కుమారి ప్రకాశ్ యాదగిరి జయకర్ కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# కామ్రేడ్ కుర్రి రమేష్ మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటు...



**మహబూబాబాద్ జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య)**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజోలు గ్రామ నాయకుడు కామ్రేడ్ కుర్రి రమేష్ మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటు అని కురవి సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ సామ పాపయ్య,ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజోలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కుర్రి రమేష్ సంతాప సభను కామ్రేడ్ గండు కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ పాపయ్య, కామ్రేడ్ పర్వత కోటేశ్వరరావు లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుల సంఘటిత పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కొనసాగిస్తున్న ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించే వాడని నేడు దేశంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తన వంతు పాత్రను పోషిస్తూ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొనే వాడని ఆవేదన వ్యక్తం చేశారు.తన మరణం పార్టీకి తీరని లోటని తన ఆశయాన్ని తుదకంత ముందుకు కొనసాగిస్తామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు భిక్షం, గ్రామ నాయకులు గూగులోతు కబాల్,గంగుల మలేష్, వెంకటేష్, రవి, ఓంకారమ్మ, నాగేంద్ర చారి,తదితరులు పాల్గొన్నారు

# టాక్స్ నిపుణులకు సత్కారం

**వరంగల్ టౌన్, జూలై 31, మేజర్ న్యూస్ సూర్య**

ఎంఎస్ఎంఈల డిజిటల్ మార్పును ముందుండి నడిపిస్తున్న వరంగల్ టాక్స్ నిపుణులకు ట్యాలీ సత్కారం ఎంఎస్ఎంఈల డిజిటల్ మార్పులో వరంగల్ టాక్స్ అండ్ అకౌంటింగ్ నిపుణులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రాదేశిక స్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో ప్రాధాన్యతను సంపాదించడంతో, ట్యాలీ సొల్యూషన్స్ సంస్థ వారి సేవలను గుర్తించి 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' పేరిట ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో 9 మంది నిపుణులను ఘనంగా సత్కరించింది, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి అకౌంటింగ్, పన్నుల వ్యవస్థలను మరింత సమర్థంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు టెక్నాలజీని వినియోగించే దిశగా వీరు అందించిన సూచనలు, మార్గదర్శకాలు, సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమం మూడు విభాగాల్లో నిర్వహించబడింది 15 సంవత్సరాల అనుభవంతో సేవలందిస్తున్న వారికి 'అకౌంటింగ్ మాస్ట్రో', ఇటీవలే రంగ ప్రవేశం చేసి ఖాళీలను పూరించడంలో విశేష పాత్ర పోషించిన వారికి 'ఎమర్జింగ్ స్టార్', ఆధునిక సాంకేతికతను వినియోగించి వినూత్న మార్గాల్లో సేవలందించిన వారికి 'టెక్ ఇన్నోవేటర్' అనే విభాగాల్లో పురస్కారాలు అందజేశారు, ఇందులో మంచన సోమేశ్వరరావు, గోల్లపూడి మురళీమోహన్, గోపాలరావు, వేమ్పటి యాదగిరి, గ్యానేందర్ జోషి, దామోదర్ ముండాడా, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, గంగిశెట్టి సంతోష్, శశిధర్ సమాలా తదితరులు ఎంపికై సత్కారం పొందారు, ఎంఎస్ఎంఈలు దేశ ఆర్థిక వ్యవస్థలో 30%కి పైగా భాగస్వామ్యం కలిగి ఉండగా, వాటి పెరుగుదల కోసం నాణ్యమైన అకౌంటింగ్ సేవలు అవసరం అవుతుండటంతో, వరంగల్ నిపుణులు అందిస్తున్న సహకారం అనూహ్య ప్రాధాన్యతను పొందింది, ఈ కార్యక్రమం ద్వారా వారి కృషికి గౌరవం లభించడం మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాల నిపుణులకు స్ఫూర్తిగా నిలుస్తోంది, ఎంఎస్ఎంఈల వృద్ధి, నిబంధనల అనుగుణత, పారదర్శకత కోసం డిజిటల్ పరిష్కారాలను ఉపయోగించడంలో టాక్స్ మరియు అకౌంటింగ్ కమ్యూనిటీ వ్యవహరిస్తున్న దృఢ సంకల్పాన్ని ఈ కార్యక్రమం స్పష్టంగా ప్రతిబింబించింది.




# ఎటివిఎంలను సద్వినియోగం చేసుకోవాలి...

## కమర్షియల్ ఇన్స్పెక్టర్ జాఫర్..

**మహబూబాబాద్ జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య)**




కేంద్రం ఏర్పాటు చేసిన ఎటివిఎం లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమర్షియల్ ఇన్స్పెక్టర్ జాఫర్ అన్నారు.గురువారం స్థానిక రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఎటివిఎం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు ప్రయాణికులకు సమయం వృదా కాకుండా సకాలంలో టికెట్ తీసుకునే వెసులుబాటు కేంద్ర ప్రభుత్వం కల్పించిందని అన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎటివిఎం నిర్వాహకురాలు సుమలత ,సిబిఎస్ఆర్ నవ్య, యాకుబ్, పోలిశెట్టి కిషన్,మురళి, సువర్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏపీఎం వెంకట్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు



**దేవరుప్పుల జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండల ఏపీఎంగా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి బదిలీపై సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలానికి వెళుతున్న సందర్భంగా గురువారం ఏపీఎం వెంకట్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికిన సీసీలు సోమనారాయణ రమాదేవి శంకర్ ఏఎం రజిత వివోఏ సరళ అందాలు ఉపేంద్ర లీలమ్మ మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు.

# పాలకుర్తి సోమేశ్వరాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పాలకుర్తి జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి అభిషేకం, అర్చనలు, హారతులు నిర్వహించగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి లు మాట్లాడుతూపాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని, వారి ఇళ్లలో శాంతి, ఐశ్వర్యం నిండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించానని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సల్వాది మోహన్ బాబు, ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి రమేష్, దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు

**భీమదేవరపల్లి, జూలై 31(మేజర్ న్యూస్ సూర్య):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పాట్ అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేయడం కోసం ఆగస్టు 02న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడతాయని అన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ముల్కనూర్ మోడల్ స్కూల్ లో సంప్రదించాలని సూచించారు. 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ఉచిత సౌకర్యాలతో కూడిన విద్యా బోధన కోసం పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.



## భీమదేవరపల్లి ఏపిఎం బదిలీ



**భీమదేవరపల్లి, జూలై 31(మేజర్ న్యూస్ సూర్య):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ఏపిఎం (అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్) గజ్జెల దేవానంద్ ధర్మసాగర్ మండలానికి బదిలీ అయ్యారు. గత పది సంవత్సరాలుగా భీమదేవరపల్లి మండలంలో విధులు నిర్వర్తించిన దేవానంద్, డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేశారు. ఈయన ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల సమాఖ్య రెండుసార్లు జాతీయస్థాయిలో అవార్డులు అందుకుంది. ఈ సందర్భంగా గురువారం కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వివోఏ లు, మండల సమితి సభ్యులు, సమాఖ్య పాలకవర్గం సభ్యులు, సిబ్బంది కలిసి ఆయనను శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. భీమదేవరపల్లి నూతన ఏపిఎం గా వర్ధన్నపేట్ నుంచి వేణు బదిలీపై రానున్నారు.

## ఫర్టిలైజర్ షాపులు ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్



**దేవరుప్పుల జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండల కేంద్రంలోని గురువారం శ్రీ సంతోష్ ఫర్టిలైజర్, సిరి సీడ్స్ ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్. రైతులకు యూరియాను, నానో ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్ విధిగా మెయింటైన్ చేయాలని తెలిపారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఏవో దివ్య ఎంపిడిఓ సురేష్ కుమార్ ఏఈఓ సాగర్ ఇతర అధికారులు ఉన్నారు.

## జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

**నర్సంపేట జూలై 31 మేజర్ (న్యూస్) సూర్య**
ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాలను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ పి గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు ఆవిష్కరించారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ.ఆగష్టు 7న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గుండు బాబ్జీ, చెన్నారావుపేట మండల నాయకులు మేరుగు శంకర్ లింగం, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు



# ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరియు జహీరుద్దీన్ అలీఖాన్ల రెండో వర్ధంతి సభ కరపత్ర ఆవిష్కరణ



**నర్సంపేట జులై 31మేజర్ (న్యూస్) సూర్య**
నర్సంపేట లోనిఅమరవీరుల స్థూపం వద్ద. (డిబిఆర్పి) వ్యవస్థాపక నాయకుడు కామ్రేడ్ ఇమ్మడి బాబు అధ్యక్షతన అమరుడు గద్దరన్న రెండో వర్ధంతి సభ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కన్నం వెంకన్న మాట్లాడుతూ ఆగస్టు 6 2025 రోజున సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ లోని క్రిస్టియన్ కాలనీ యందుజరగబోయే సభను విజయవంతం చేయాలని నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు కల కల కోసం కాదు కల ప్రజల కోసం అంటూ ఆనాడు ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న గ్రామ గ్రామాన పల్లె పల్లెనా ప్రజలను చైతన్యం చేస్తూ తన యొక్క ఆటపాటలతో ప్రజా ఉద్యమాలను నిర్మించిన గొప్ప కళాకారుడు గద్దర్ అన్న అన్నారు అంతేకాదు గోసి గొంగడి కి గద్దర్ అన్న పెట్టింది పేరుగా నిలిచినాడు అని అన్నారు ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక సాంస్కృతిక జానపద సామాజిక ఉద్యమ కళాకారుడు సామాజిక విప్లవ కళాకారుడు తయారు అవుతున్నాడు అంటే అది కేవలం గద్దర్ అన్న యొక్క పాటను గోసి గొంగడిని ఆదర్శంగా తీసుకొని ఆ కళాకారుడు ముందుకు కొనసాగుతున్నాడు ఈ యొక్క గొప్పతనం అమరజీవి ప్రజా యుద్ధనౌక గదరన్నకే దక్కుతుంది అని వారు అన్నారు నేను కళా రంగంలో ఈ స్థాయికి ఎదగడానికి కారణం కూడా గద్దర్నే అంటూ గద్దర్ అన్నను నర్సంపేట ప్రాంతానికి తీసుకువచ్చిన రోజు ఈ గడ్డను చూసి మురిసిపోయినాడు విప్లవాలకు పురిటిగడ్డగా ఎర్రజెండాకు పెట్టింది పేరుగా ఈ నర్సంపేట గడ్డ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అంటూ ఓంకార్ చనిపోయేటప్పటికి ఆయన ఒంట్లో బుల్లెట్ ఉంచుకొని చనిపోయాడు అట్లాగే నా ఒంట్లో కూడా బుల్లెట్ ఉంది అంటూ పోరాటాల వీరుడు ఓంకార్ను ఆనాడు గద్దర్ అన్న గుర్తు చేశారు అన్నారు అంతేకాదు నేను ఎర్రజెండాను భుజంపై మోస్తూ ప్రజల పాటలు పాడుతూ ప్రజా ఉద్యమాలలో నిలవడానికి గద్దర్ అన్న ఒక కారణమని వెంకన్న అన్నారు అదే రకంగా సామాజిక ప్రజా కవుల కళాకారుల స్మారక రాష్ట్ర కమిటీ కన్వీనర్ గడ్డం శరత్ పాల్గొని మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌకగద్దరన్న రెండో వర్ధంతి సభ కార్యక్రమం వరంగల్ లో జరుగుతుందన్న విషయాన్ని తెలియజేస్తూ సభను విజయవంతం చేయాలని నర్సంపేట ప్రజలను కోరినాడు ఇంకా ఈ కార్యక్రమంలో బుల్లెట్ వెంకన్న (తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల రాష్ట్ర నాయకులు సూధమల్ల అశోక్ (సామాజిక ప్రజాకవుల కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర నాయకులు )అలాగే డాన్స్ మాస్టర్ పోగుల కన్నయ్య నర్సంపేట తెలంగాణ ఉద్యమ కళాకారులు తాళ్ల సునీల్ కొడెపాక మొగిలి గణిపాక అశోక్ బాదావత్ సక్రు.తదితరులు పాల్గొన్నారు

# సమస్యల వలయాల్లో గ్రామపంచాయతీలు.



**నర్సంపేట జూలై 31 మేజర్ (న్యూస్ )సూర్య**
గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలతో గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఈ సమస్యలకు ప్రధాన కారణం గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమన్వయం లేకపోవడం మే కారణం అని ఆయన అన్నారు.వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి దోమల నివారణకు ఏ ఒక్క గ్రామంలో దోమల మందు, బీచిపౌడర్ చల్లించలేదని ఆయన అన్నారు, గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు, గ్రామంలోని వీధి రోడ్లకు మొరం పోయించాలని అన్నారు, తక్షణమే స్థానిక సమస్యలు పరిష్కరించుకుంటే ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికాక తప్పదని వారు హెచ్చరించారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం...

### కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ...ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ..



**కేసముద్రం, జూలై 31:**
ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే మురళి నాయక్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు బండారు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, షేక్ మహమ్మద్ అలీ, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, మండల నాయకులు తరాల వీరేష్ యాదవ్,తరాల సుధాకర్, పరాంకుశం శ్రీహరి, మహమ్మద్ రఫీ ఖాన్, ప్రభురాణి, సేవల్ తో పాటు జిల్లా,మండల, పట్టణ,గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్‌కు బాటవేసే బడిగా డాఫోడిల్స్ పాఠశాల

**యువత మాదకద్రవ్యాల వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలి**

**డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ పిలుపు!**

**టొబాకో ఫ్రీ జనరేషన్ అనే మాదకద్రవ్యాలపై డాఫోడిల్స్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు**

**ఈ ప్రదర్శన కార్యక్రమం తో చెర్మన్ చింతల నరేందర్ కు ప్రశంసల వర్షం**



**నర్సంపేట జులై 31 మేజర్ (న్యూస్ )సూర్య**

యువత మాదకద్రవ్యాల వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలని రానున్న తరం ఆరోగ్యంగా ఉండాలంటే... టొబాకో ఫ్రీ జనరేషన్ తప్పనిసరి అని డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం నర్సంపేట లోని డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో నికోటిన్, సిగరెట్, గుట్కా వంటి మాదకద్రవ్యాలు,మానసిక నాశనం చేసే పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు,టొబాకో ఫ్రీ జనరేషన్ అనే కార్యక్రమం పై భారీ ర్యాలీ నిర్వహించి నర్సంపేట లోని ప్రధాన కూడలిలో ఈ కార్యక్రమం పై ప్రత్యేకంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలపై ప్రదర్శన కార్యక్రమాలు ఎడ్యుకేషనల్ ఛార్ట్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ....విద్యార్థులు, యువత తమ లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, నెగటివ్ దారుల్లోకి మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న తరం ఆరోగ్యంగా ఎదగాలంటే, వారిలో చిన్నప్పటి నుంచే చైతన్యం పెంచాలి. టొబాకో లాంటి మానసిక నాశనకర అలవాట్లపై విద్యార్థులకి యువతకి అవగాహన కల్పించడం చాలా అవసరం అని అన్నారు. అనంతరం తమతమ జీవితాలతో పాటు సమాజ భవిష్యత్తు గురించి ఆలోచించే విద్యాసంస్థలు అరుదు... అలాంటి అరుదైన విద్యా ఆలయం డాఫోడిల్స్ పాఠశాల అంటూ ఈ ప్రదర్శనలు చూసిన ప్రతి ఒక్కరు చెర్మన్ చింతల నరేందర్ కు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




# గానుపహాడ్ చిటకోడూరు వంతెన పనులు పూర్తి చేయాలని డిమాండ్

**-నిర్లక్ష్యానికి నిరసనగా 4వ రోజు రిలే దీక్ష-**

**మద్దతు తెలిపిన సామాజిక సేవకులు బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా,సీపీఐ ఆది సాయన్న,**

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి. జులై 31):-**

జనగామ జిల్లా గానుగుపాడు చీటకోడూర్ వంతెనల పనులను వెంట నే పూర్తి చేయాలని కోరుతూ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి యాసరపు కరుణాకర్,ఇరుగు సిద్దులు ఆధ్వర్యంలో కొన సాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన మహ మ్మద్ యాకుబ్ పాషా సంఘానికి పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ.."గానుపహాడ్ వంతెన పనులు 2023లో ప్రారంభించినప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా నిలిపి వేశారు. అయితే అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు పునఃప్రారంభం కాలేదు. దీని నేపథ్యంలో సాధన సమితి నాయకులు పలుమార్లు అధి కారులను కలిసి వినతులు చేసినా స్పందన లభించలేదని తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా పలుమార్లు అధికారు లకు ఫోన్ చేసి వంతెన పనులను పూర్తిచేయాలని కోరినప్పటికీ అధికా రుల నిర్లక్ష్యం కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, ఇటీవల ఓ కారు వంతెనలో పడిపోయిన సంఘటన ఉదా హరణగా నిలుస్తుందని యాకుబ్ పాషా పేర్కొన్నారు. ఇంతటి ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరం. ఇలాంటి పరిస్థితే కొనసాగితే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి ఉంటుంది. ఉద్యమాల పుట్టి నిల్లు అయిన జనగామ, ప్రజల హక్కుల కోసం పోరాడిన గడ్డ ఇది అని హితవు పలికారు. ఇప్పటికైనా గానుపహాడ్ నుండి హుస్నాబాద్, చీటకోడూర్ వరకూ వంతెనల పనులను తక్షణం పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సాట్ల బాలరాజు,సీపీఐ జిల్లా,మండల నాయకులు జురవి రమేష్,చల్లోజు మల్లేశం,జేరిపోతులు శ్యామ్,గొంగల్ల కుమార్, చీటకోడూర్ మాజీ సర్పంచ్ లు బోట్ల సాయిలు,రావుల రాజయ్య,కొమురయ్య,మునిగే కళ్యాణ్,గడ్డం ఉపేందర్,రఘు,రమేష్,విజయ్ కుమార్,సుధాకర్,సంతోష్,ధర్మందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పంట క్షేత్రాలను సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న..



**కేసముద్రం, జూలై 31:**

కేసముద్రం మండలంలోని బెరువాడ శివారు చెరువు ముందు తండాలో పత్తి, మిరప నారుమడి,వివిధ పంట క్షేత్రాలను కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, పెనుగొండ వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్. సాయి చరణ్ సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న రైతులకు ప్రస్తుత సీజన్లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల మీద పలు సలహాలు సూచనలు అందజేశారు. మిరప నారుమడి యాజమాన్య పద్ధతుల మీద సలహాలు అందజేశారు. ప్రస్తుతము పత్తిలో రసం పీల్చే పురుగులైన పెనుబంక, పచ్చ దోమ ఉదృక్తి పెరిగే అవకాశం ఉన్నందున, తగు జాగ్రత్తలు తీసుకోవలని సూచించారు. అదే విధంగా పై పాటుగా నానో యూరియా వాడకాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం పిఎసిఎస్ కేసముద్రం ఎరువుల కేంద్రాన్ని తనిఖీ చేశారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం.. శుభాకాంక్షలు..



**దేవరుప్పుల జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి ఉపేంద్ర బాలరాజు కూతురు అర్చన కడవెండి గ్రామానికి చెందిన సుడిగేల యాదమ్మ పరుశరాములు కుమారుడు సందీప్ యాదవ్ వివాహం గురువారం దేవరుప్పుల భార్గవి గార్డెన్స్ లో జరుగగా ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు ఈదునూరి నరసింహా రెడ్డి వర్రె మధు తోటకురి దశరథ తోటకూరి రేణుక కిష్టయ్య సీనియర్ నాయకులు కారుపోతుల భిక్షపతి తీగల సత్తయ్య శీల తిరుమలేష్ యాదవ్ వంగ అర్జున్ రామచంద్రు కొండయ్య చింత పరుశరాములు తదితరులు.

## పదవి విరమణ శుభాకాంక్షలు

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి. జులై 31):-**

ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్ ) ధర్మకంచ, జనగాం లో ఉద్యోగ విరమణ పొందుతున్న సుదీర్ చందర్ రెడ్డి కి కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. తన వృత్తి ధర్మాన్ని నీతి నిజాయితీలతో పదిహేను సంవత్సరాలుగా వివిధ ఇంటర్ కాలేజీలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి అందరి అధికారుల మన్ననలు పొంది, విద్యార్థుల అభ్యున్నతికి మరియు తోటి అధ్యాపకుల అభ్యున్నతికి కృషి చేసిన ఏడునూతుల సుధీర్ రెడ్డి కి జనగామ జిల్లా టిఎన్జీవోస్ ఇంటర్ అధ్యక్షులు బాబు, ట్రెజరర్ వంగపల్లి విష్ణు మరియు టిఎన్జీవోస్ జనగామ జిల్లా సెక్రటరీ పెండ్యాల శ్రీనివాస్ పదవి విరమణ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో కళాశాల సీడీసీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, కళాశాల స్టాఫ్ సెక్రటరీ వై . శ్రీకాంత్ రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ రవీందర్ రెడ్డి, సుదీర్ చందర్ బందు మిత్రలు,అధ్యాపకులు శేఖర్, అఫ్జల్, శ్రీనివాస్, ముక్తాదిర్, రవిప్రసాద్, రజిత, వరుదిని, ప్రియదర్శిని, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



### విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన 2006-07

# టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించినట్లయితే మెరుగైన ఫలితాలు సాధిస్తారు**



**దేవరుప్పుల జూలై 31 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 55 మంది, సింగరాజుపల్లి హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల లోని 15 మంది విద్యార్థులకు మొత్తం 70 మంది విద్యార్థులకు గురువారం 2006-07 సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులంతా కలిసి పాఠశాలకు మా బ్యాచ్ తరపున ఏదైనా సహాయం అందించాలని నిర్ణయించుకొని 70 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని సామర్థ్యాలలో ముందుంటారని వారిని ప్రోత్సహించినట్లయితే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఆ దిశగా ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు కూడా సహకారం అందించాలని చదువుతోపాటు క్రమశిక్షణ సంస్కారం మానవతా విలువలు పెద్దలపట్ల గౌరవం ఉండే విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా హరిజన కాలనీ ప్రధానోపాధ్యాయులు అంజయ్య ఉపాధ్యాయులు మాధవి చైతన్య సునీత శ్రావణి తోపాటు పూర్వ విద్యార్థులు రాపాక రమేష్ కొంగరి మురళి నోముల సతీష్ జోగు మహేందర్ నరేష్ సోమరాజు ఆయాలు సోమలక్ష్మి శ్రీలత పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించడం

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ కాఫీని అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు**

**ఆపదకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యేనాగరాజు గారికి కృతజ్ఞతలు తెలిపిన మంద రిషిత్ కుటుంబ సభ్యులు.**



**వర్ధన్నపేట జూలై 31 మేజర్ న్యూస్ సూర్య** పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపద కాలంలో మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి పేద ప్రజల కండగా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. వర్ధన్నపేట మండలం లోని చెన్నారం గ్రామానికి చెందిన మంద నాగరాజు కుమారుడు మంద రిషిత్ 3సం. చెవ్వు సమస్యలతో బాధపడుతున్న క్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో కోటి ప్రభుత్వ ఈ ఎన్ టి ఆస్పత్రిలో చికిత్స కోసం బాధిత కుటుంబానికి రూ. 7,00,000/-ల (7లక్షల రూపాయల ) ఎల్ ఓ సి కాపీని గురువారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించేదుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షల రూపాయలతో ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావదనీ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి ఎమ్మెల్యే ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంద నాగరాజు, కొమురమ్మలు ఎమ్మెల్యే నాగరాజుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, ఓబీసీ జనరల్ సెక్రటరీ ఉప్పరపల్లి యాదగిరి, మండల యూత్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు, బర్ల సతీష్, మాజీ గ్రామ సర్పంచ్ సింధం లక్ష్మి నారాయణ, కల్లెపు రాజు, తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ విద్యార్థి మిస్సింగ్ చేదించిన పోలీసులు...

**-విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగింత**

**-దంతాలపల్లి పోలీసుల పని తీరు అభినందనీయం**



**దంతాలపల్లి జూలై31( సూర్య న్యూస్):** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నుండి గురువారం ఉదయం ప్రహరీ గోడ మీద నుండి తప్పించుకొని పారిపోయిన 9వ తరగతి విద్యార్థి మంజు చరణ్ దాట్ల గ్రామానికి చెందిన విద్యార్థి ఇట్టి విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దంతాలపల్లి పోలీసులు ఎస్సై రాజు,సీఐ గణేష్ పర్యవేక్షణలో చకచక్యంగా సమాచారాన్ని,రాబట్టి విద్యార్థి మిస్సింగ్ ను చేదించి విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించారు, విద్యార్థి మిస్సింగ్ తో ఆందోళన చెందిన పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు ఈ విషయంలో పోలీసులు చేసిన పనితీరును పలువురు అభినందించారు.. పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ చందర్ నరసయ్య,బా హుసింగ్,గణేష్, తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లిగోరిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- మెడికవర్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహణ**

**కొత్తపల్లిగోరి (రేగొండ), జూలై 31, మేజర్ న్యూస్ (సూర్య):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి నూతన మండల కేంద్రంలో గురువారం మెడికవర్ హాస్పిటల్ వరంగల్, లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయబడిందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... ఈ శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులు, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు. గుండెకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా, మెడికవర్ హాస్పిటల్ వారు పూర్తి ఉచిత వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే, కంటిలో పొరల సమస్యలు, శుక్లాలు ఉన్నవారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు లయన్ గుంటూజు వెంకన్న ఆప్తాలమిక్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. దివ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకన్న ఆప్తాలమిక్, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ, స్థానిక వైద్యులు శ్యామ్, చంద్రమౌళి, మెడికవర్ వైద్య బృందం, ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు, కొత్తపల్లిగోరి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పుట్ట రవి, ఓబీసీ సెల్ మండల ఉమ్మడి అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

